జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 23 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 76 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం, వైశాఖ మాసము , ఉత్తరాయణము, వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM, సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం, స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పాక్ ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇవ్వొద్దు

### టర్కీకి ఘాటుగా హెచ్చరించిన భారత్

న్యూఢిల్లీ,మే22(ప్రజాజ్యోతి): పాకిస్తాన్‌కి ఇటీవల కాలంలో టర్కీ మద్దతు ఇవ్వడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. టర్కీకి బలమైన సందేశాన్ని పంపింది. పాకిస్తాన్ నుంచి వస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని పరిష్కరించడానికి టర్కీ పనిచేయాలని భారత్

మిగతా1 2లో..

## పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ

### ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు
### యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ

న్యూఢిల్లీ,మే22(ప్రజాజ్యోతి): యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని

మిగతా 2లో..




# మట్టిలో కలిపేశాం..

## పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం



- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం
- సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు
- మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ
- రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం

జయపుర,మే22(ప్రజాజ్యోతి): మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల

# కేసీఆర్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

- పార్టీలో పనితీరుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసహనం
- బీజేపీకి చేరుతున్న తీరును తప్పుపట్టిన కవిత
- పార్టీలో ఎవరికీ అందనంత దూరంగా కేసీఆర్ తీరు
- పార్టీ రజతోత్సవ సభలో సీనియర్లకు దక్కని ప్రాధాన్యం

## కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ లేఖను సంధించిన తనయ

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బటబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను



వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపితో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్

మిగతా 2లో..



## కృష్ణా నుంచి ఏపీ, తెలంగాణ అవసరాలకు నీరు

### ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

### రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి
### యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలి
### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం

మిగతా 2లో..



## తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది
- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్
- అభివృద్ధిలో భాగమే రైల్వేల ఆధునీకరణ
- వరంగల్ స్టేషన్ ప్రారంభోత్సవంలో డీకే అరుణ

2 లో

## ఫెమా నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు

### ఎమ్మెల్యే యశస్విని అత్త ఝాన్సీరెడ్డికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీరెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు

మిగతా 12లో..

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

### మరోమారు కేసీఆర్‌తో హరీష్ మంతనాలు

గజ్వేల్,మే22(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ-అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కెసిఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్,

మిగతా 12లో..



# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో!?



### కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో
### కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
### వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
### అందాల పోటీలతో దుబారా ఖర్చులు
### పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ

మిగతా 2లో..

## గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

### షెడ్యూల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ

హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసంతో అత్యంత ప్రమాదం !

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాద్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.

# కేసీఆర్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు



మొదటిపేజీ తరువాయి..

ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కెటిఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కెసిఆర్‌ను పక్కన పెట్టారని, కెటిఆర్ అంతా తానై కెసిఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో!?

మొదటిపేజీ తరువాయి..

పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న



చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమిషన్ల పాలన కొనసాగుతున్నది. కమిషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమిషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు.'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవా లనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేశారు. రిమాండ్ కాలంలో ఆమెను, జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రశ్నించారు.

## పాక్ ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇవ్వొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆశిస్తున్నట్లు ప్రభుత్వం గురువారం తెలిపింది. ఉగ్రవాదాన్ని దేశ విధానంగా ఉపయోగించుకోకుండా పాకిస్తాన్‌ని నిరోధించడానికి, దశాబ్దాలుగా ఆశ్రయం ఇస్తున్న ఉగ్రవాద ఎకో సిస్టమ్‌పై విశ్వసనీయమైన, ధ్రువీకరించదగిన చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ టర్కీని కోరింది. 'పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం మానేయాలని మరియు దశాబ్దాలుగా అది పెంచి పోషిస్తున్న ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థపై విశ్వసనీయమైన,ధృవీకరించదగిన చర్యలు తీసుకోవాలని టర్కీ గట్టిగా కోరుతుందని మేము ఆశిస్తున్నాము. సంబంధాలు ఒకరి ఆందోళనలకు మరొకరి సున్నితత్వంపై ఆధారపడి ఉన్నాయి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత టర్కీ, పాకిస్తాన్‌కి మద్దతు ఇచ్చింది. భారత్ పై దాడి చేయడానికి పాకిస్తాన్ టర్కీ తయారీ డ్రోన్లను ఉపయోగించింది. ఇదే కాకుండా, వీటిని ఆపరేట్ చేయడానికి ఇద్దరు టర్కిష్ వ్యక్తుల్ని నియమించింది. అయితే, భారత్ జరిపిన దాడుల్లో టర్కీ డ్రోన్లు ధ్వంసం కావడంతో పాటు ఇద్దరు వ్యక్తులు కూడా మరణించారు. ఈ నేపథ్యంలోనే భారత్, టర్కీ మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. టర్కీ నుంచి భారత్‌కి దిగుమతి అయ్యే ఆపిల్స్‌ని భారత వ్యాపారులు కొనడం లేదు. దీంతో పాటు టర్కీకి వెళ్లే టూరిస్టుల సంఖ్య చాలా తగ్గింది. ఇదే కాకుండా, ఎయిర్ పోర్టు గ్రౌండింగ్ సేవలు అందించే, టర్కీకి చెందిన సంస్థ సెలిబి అనుమతిని రద్దు చేసింది.

# ఆపరేషన్ సిందూర్ వేళ పాక్ దుస్సాహసం

### ఉగ్రమూకలను భారత్‌లోకి జొప్పించే యత్నం తిప్పికొట్టిన సరిహద్దు బీఎస్‌ఎఫ్ జవాన్లు

న్యూఢిల్లీ,మే22(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ జోరుగా జరుగుతున్న వేళ పెద్ద సంఖ్యలో ఉగ్రమూకను భారత్‌లోకి పంపేందుకు పాక్ యత్నించింది. సరిహద్దు వెంబడి భారత్‌లోకి జొప్పించే ప్రయత్నం చేయగా భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. దీంతో ఉగ్రమూకలు భారత్‌లోకి రాకుండా అడ్డుకట్ట పడింది. ఈ విషయాన్ని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ధ్రువీకరించింది. మే 8వ తేదీన 45-50 మంది ఉగ్రవాదులను సరిహద్దులు దాటించి భారత్‌లోకి పంపించేందుకు పాక్ దళాలు తీవ్రంగా యత్నించాయి. ఇందుకోసం భారీగా షెల్లింగ్ కూడా చేపట్టినట్లు పేర్కొన్నాయి. బీఎస్‌ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్‌ఎస్ మండ్ ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'మా జవాన్లు వారికి తీవ్ర స్థాయిలో నష్టం కలిగించారు. పెద్ద ఎత్తున ఉగ్రవాదులు సరిహద్దులు దాటేందుకు వస్తున్నట్లు మా వద్ద ముందే సమాచారం ఉంది. వారి కోసం కాచుకు కూర్చొని.. గుర్తించగానే దాడులు నిర్వహించాము. ఆ గ్రూపులో దాదాపు 45-50 మంది వరకు ఉన్నారు. వారు మా వైపునకు వచ్చారు. దీంతో అదును చూసి వారిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాము. మేము ఊహించినట్లే తమ పోస్టుల నుంచి వారు భారీ స్థాయిలో కాల్పులు మొదలుపెట్టారు. ఈ క్రమంలో మేము అత్యంత కచ్చితత్వంతో కాల్పులు జరిపాము. దీంతో వారు తమ పోస్టులను వదిలేసి పలాయనం చిత్తగించారు. దాదాపు గంటన్నరలోనే వారికి మేము బుద్ధి చెప్పాము. వారి బంకర్లు, ఆయుధాలను ధ్వంసం చేశాము. వారు మరోసారి వస్తే పదింతల శక్తితో తిప్పికొట్టేందుకు మా జవాన్లు సిద్ధంగా ఉన్నారు. ఇందుకు సంబంధించి బీఎస్‌ఎఫ్‌కు స్పష్టమైన ఆదేశాలున్నాయి. బీఎస్‌ఎఫ్‌లోని మహిళా జవాన్లు కూడా పురుషులతో సమానంగా శత్రువులపై పోరాడే బాధ్యతలను నిర్వహించారు. వారిని చూస్తే మాకు గర్వంగా ఉంది' అని డీఐజీ వెల్లడించారు. బుధవారం పూంచ్‌లోని బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్‌ను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్మీ, బీఎస్‌ఎఫ్ సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్ వేళ జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్‌ఎఫ్ తిప్పికొట్టింది. మే 8వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో సాంబ జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుల వద్ద ఈ పరిణామాలు చోటుచేసుకొన్నట్లు బీఎస్‌ఎఫ్ ఎక్స్ పోస్టులో వెల్లడించింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులు మృతి చెందినట్లు బీఎస్‌ఎఫ్ వర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది
- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్
- అభివృద్ధిలో భాగమే రైల్వేల ఆధునీకరణ
- వరంగల్ స్టేషన్ ప్రారంభోత్సవంలో డీకే అరుణ



హైదరాబాద్,మే22(ప్రజాజ్యోతి): తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఎసీ/నాన్‌ఎసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷-లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# వర్షాకాలంలో సమస్యలకు పోలీస్ శాఖ సన్నద్ధం

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 22(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లాలో రాబోవు వర్షాల ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా, పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో ముందస్తుగా పకడ్బందగా చర్యలు చేపడుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు గురువారం సాయుధ దళ ముఖ్య కార్యాలయం లో గల ఫ్లడ్ రిలీఫ్ కొరకు ఉంచిన సామగ్రిని తనిఖీ చేశారు జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరు కునే అవకాశం ఉంటుందన్నారు. గత సవత్సరం గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయని భారీ వర్షాలతో జిల్లాలని లోతట్టు ప్రాంతాలు జలమయం అయినపుడు కాపాడేందుకు జిల్లాలో ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ రోప్ అన్నిటిని సిద్ధం చేయటం జరిగిందని ఎస్పీ జానకి వివరించారు. జిల్లాలో అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు ప్రాణహాని కలవకుండా వారిని సులువుగా కాపాడటం కోసం అన్ని చర్యలు తీసుకోవటం కోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో తనిఖీ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల వరదల్లో చిక్కుకున్న ని కాపాడేందుకు ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ రోప్ వస్తువులు పోలీస్ శాఖ వారికి చాలా అవసరం కాబట్టి అట్టి వాటిపై ఈ నెలలో పోలీస్ సిబ్బంది కి నిష్ణాతుల చేత శిక్షణ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. గతంలో 70 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెల్పినారు. వివిధ ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పోలీస్ వారు వారి ప్రాణాన్ని పణంగా పెట్టి రోప్ తో, లైవ్ జాకెట్ తో రిస్క్ చేసి కాపాడటం కోసం ఈ శిక్షణ ఎంతో అవసరం అని సూచించారు. మన వద్ద ఉన్న ఎయిర్ బోర్డ్స్ సులువుగా, సిబ్బందికి కష్టం కలగకుండా వారిని కాపాడవచ్చును అన్నారు. గత సవత్సరం వచ్చిన వరదల నష్టాలను దృష్టిలో ఉంచుకుని మరియు రాబోవు వర్షాల దృష్ట్యా అందరు పోలీసు అధికారులు సమాయత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంనిరంజన్, రమేష్, అర్.ఎస్.ఐ లు రవి కుమార్, రాజ శేఖర్, సాయి కృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు శివంగి టీం తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో గాలి బీభత్సం



వాంకిడి, మే 22 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో గురువారం రోజు సాయంత్రం ఆకస్మిక్తంగా ఉరుపులు మెరుపులతో చల్లటి గాలి బీభత్సం రావడంతో, ప్రజలు ఉరుకులు పరుగులతో , స్థానిక వ్యాపార సముదాలలో బీభత్సం సృష్టించింది, గత నాలుగు రోజుల నుండి వాతావరణ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు తెలియజేయడంతో, ప్రజల తీవ్ర ఇబ్బందులు గురి అయ్యారు. దాదాపు గంటసేపు ఈదురు గాలులు విచడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు.

## వర్షాకాలం వరద ముప్పు నివారణకు చర్యలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే22, (ప్రజాజ్యోతి) : వర్షాకాలంలో వరద ముప్పును నివారించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జి.ఎన్.ఆర్ కాలనీ సమీపంలోని చెక్‌డ్యామ్ ఎత్తును తాత్కాలికంగా తగ్గించారు. గత సంవత్సరం జరిగిన భారీ వర్షాల నేపథ్యంలో చెక్‌డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో అదనంగా వచ్చిన నీరు కాలనీలలోకి ప్రవహించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత నీటిపారుదల, పురపాలక, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలానికి ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమన్వయంతో పనులు చేపట్టి చెక్‌డ్యామ్ ఎత్తును తగ్గించగా, వర్షపు నీరు సమర్థవంతంగా ప్రవహించి దిగువ ప్రాంతాలకు చేరకుండా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు వర్షాకాలంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎలాంటి అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన ఇవ్వడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

## సత్తనపల్లి పిఏసిఎస్‌లో నిధులు దుర్వినియోగం చేసిన సీఈఓపై

### జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఫిర్యాదు



ఖానాపూర్ మే 22 (ప్రజా జ్యోతి) : ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నిధులు దుర్వినియోగం చేసిన సీఈఓ పై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఫిర్యాదు చేశారు గురువారం సత్తనపల్లి పిఎస్ డైరెక్టర్లు బత్తుల నారాయణ బలాష్టు రాజన్న బాదం శంకర్ దొమ్మడి గణేష్ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు గత అనేక సార్లుగా సంబంధిత జిల్లా సహకార శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో వారన్నారు

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





ఖానాపూర్ మే 22( ప్రజా జ్యోతి) : ఖానాపూర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలసికలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ..వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అధిక తూకంతో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సివిల్ సప్లై డిఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు





నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 22, (ప్రజాజ్యోతి) : దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం. భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చిన అనంతరం, వర్మ చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యు న్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్య సేవలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడింది

- ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్సరే ప్లాంట్ ప్రారంభం
- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ మే 22( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం పేదల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉందని ప్రజా సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్రే మిషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై అంకితమవ్వాలని అన్నారు.డాక్టర్లు ఎప్పటికప్పుడు స్టోర్ రూంలో భద్రపరచిన మందలను పరిశీలించాలని అన్నారు.కొరత లేకుండా చూడాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం పని చేస్తోందని అన్నారు. పట్టణంలో గల కానాపూర్ ఆస్పత్రికి ఖానాపూర్ తో పాటు కడెం పెంబి దస్తురాబాద్ మామడ మండల ప్రజల సైతం వైద్య చికిత్సల కోసం వస్తుంటారని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ పేర్కొన్నారు



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఆస్పత్రి సూపరెంటెంట్ వంశీధర్ డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అరులకు అందేలా చూడాలి








- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష ఎమ్మెల్యేవెడ్మ పటేల్
- ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశఓ

ఖానాపూర్ మే 22( ప్రజాజ్యోతి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆమే సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, అమలు పురోగతిపై అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, బేస్ మెంట్, స్లాబ్ తదితర పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేందుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు నిబంధనల మేరకు పూర్తయ్యేలా చూడాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనిదినాలు కల్పించాలని సూచించారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులకు అటవీ శాఖ అనుమతులు వెంటనే మంజూరుచేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశు ధ్య పనులను నిరంతరం కొనసాగించాలని, రోడ్ల మరమ్మత్తులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కడెం ప్రాజెక్టు నిర్వహణ, భారీ వర్షాలు, వరదల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలనీ సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వారి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ, రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి శాఖ వ్యవహరిం చాలని, బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డిఓ రత్న కళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖల ఇంజనీర్లు అశోక్ కుమార్, శంకరయ్య, విట్టల్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న తాహసిల్దార్ సుజాత ఎంపీడీవో సునీత, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

- పంట పొలాలు విద్యుత్ తీగలు యమా పాశాలుగా మారుతున్నాయి.



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 22 మే : బజార్ హత్నూర్ మండలం లోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు యమా పాశాలుగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి మరికొన్నిచోట్ల నేలకు వంగి ఉండడంతో తీగలు పంట పొలాల్లో పడి వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నాయి. చేతికి అందేలా విద్యుత్ తీగలు ఉండడంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రైతులు పంట పొలాల్లో పనులు చేసుకుంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల నుంచి విద్యుత్ కనెక్షన్లు అధికం కావడంతో ఓవర్ లోడ్ అయి కరెంట్ కోతలు అధికమవుతున్నాయి. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యలను పరిష్కరించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంట పొలాల్లో ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు గ్రామాల్లో డి డి ఆర్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## భాగ్య రెడ్డి వర్మకు జయంతి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల





నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రముఖ సంఘ సంస్కర్త, దళిత ఉద్యమ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నాం ఆయన దళితుల విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని గుర్తించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ జీవితం, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన చూపిన దారిలో నడిచి, సమాజ సేవలో భాగస్వాములవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏ.ఓ యూనిస్ అలీ, ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, సమ్మయ్య, ఆర్.ఐ లు రాంనిరంజన్ రావు, రమేష్, ఆర్.ఎస్ఐ లు రవి కుమార్, రాజ శేఖర్, సాయి కృష్ణ, ఎం.రవి, పోలీస్ సిబ్బంది డి.పి.ఒ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా

# తీర్చిదిద్దేందుకు చర్యలు కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 22, (ప్రజాజ్యోతి) : గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి అంశాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకుల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు. జూన్ 30లోపు గృహ, వాణిజ్య పన్నుల వసూలు వంద శాతాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో పారిశుద్ధ్య, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ప్రాంతాల్లో తగిన సదుపాయాలు కల్పించాలన్నారు.

ముఖ్య కూడళ్ల వద్ద వ్యర్థాలను పారవేయకుండా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,



మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భౌతికాయాలకు నివాళులు

- ఒకే కుటుంబంలో నలుగురు మరణం - చిన్న బోయిన వీధి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన హనుమంతు నాయుడు



**గద్వాల(ప్రజా జ్యోతి) మే 22:** గద్వాల జిల్లా వాసులు ఒకే కుటుంబంలో నలుగురు మరణించడంతో చిన్నబోయిన వీధి గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్, భార్య పవిత్ర, అభిరామ్, జ్యోష్న కర్ణాటక రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అట్టి విషయం తెలుసుకొన వెంటనే గద్వాల కేంద్రంలో బీసీ కాలనీలో వారి స్వగృహానికి వెళ్లి,వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాస్ హనుమంతు నాయుడు మరియు పార్టీ నాయకులు.

## భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలి

- జిల్లా కలెక్టర్ బియం సంతోష్





**గద్వాల మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణంలో భాగ్యరెడ్డివర్మ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమాజంలో అసమానతలను తొలగించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు.ఆయన దళితుల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి,వారిలో ఆత్మవిశ్వాసం పెరగాలనే లక్ష్యంతో పనిచేశారని అన్నారు.దళిత బాలికల కోసం పాఠశాలలు స్థాపించి వారికి మంచి భవిష్యత్ మార్గం చూపారని తెలిపారు.అస్పృశ్యత,దేవదాసి వంటి అన్యాయాలను ఎదురించి,సమాజంలో మంచి మార్పు తేవాలని ఎంతగానో కృషి చేశారని చెప్పారు.ఈ తరం యువత భాగ్యరెడ్డి వర్మ చూపిన మార్గాన్ని అనుసరించి,సమాజ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు సమర్థంగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,ఆర్డీవో శ్రీనివాస రావు,ఎ.ఓ నరేందర్,బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో పోక్సో యాక్ట్ పై ప్రజలకు అవగాహన





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 22 (ప్రజా జ్యోతి):** మక్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జి. నరసింహులు మాట్లాడుతూ గ్రామం బాల్యవివాహాలు,బాల కార్మికులు లేని గ్రామంగా మారటానికి గ్రామ ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. పిల్లలు ఎటువంటి సమస్యలకైనా గురవుతుంటే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఎప్పుడైనా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ హెల్ప్‌లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. లీగల్ అడ్వకేట్ కవిత మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం నిషిద్ధమని, ఇటువంటి పెళ్లిళ్లు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల మక్తల్ మండల పరిధిలో నాలుగు బాల్యవివాహాల కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అలాగే పోక్సో యాక్ట్ మరియు సంబంధిత చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది మరియు ఎంపీటీసీ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్







**గద్వాల మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల్ మండలంలోని చెనుగొనిపల్లి, గుంటిపల్లి గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,తేమ శాతం, లారీ లోడింగ్, ఓపియంఎస్‌లో డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం 17%కు చేరగానే వెంటనే సంచుల్లో నింపి,లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని,వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని,డేటా పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి అవసరమైన గన్ని సంచులు,లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి,కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు,వసతుల గురించి తెలుసుకున్నారు,రైతులు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపియంలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

- అర్హత లేని వారికి మంజూరు చేసినట్లయితే అధికారులపై చర్యలు తప్పవు

- హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 22 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్తాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వద్ద భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫొటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్తలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరీకీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను ఆదేశించారు. కిందిస్తాయి ఉద్యోగి చేసిన సిఫారసు ను పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డి ఇ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవినారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారిని సన్మానించిన ముడా ఛైర్మెన్



**మహబూబ్ నగర్ మే 22 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ చారి, నరేందర్ గౌడ్ లను మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గురు వారం సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికతీసేందుకు ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మీడియా సెల్ కన్వినర్ సి.జె బెన్హర్, చింతకాయల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ



**మహబూబ్ నగర్ మే 22 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** హదళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతిని మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురు వారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.హఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే సమాజంలో నెలకొని ఉన్న వివక్షతలు, అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు.హకార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు విద్య అందించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ: డీసీ ఆర్బీ ఎస్సై శేఖర్






**గద్వాల మే22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సామాజిక సంస్కర్త భాగ్య రెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి కార్యాలయ అధికారులు, సిబ్బంది పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీసీ అర్బి ఎస్సై శేఖర్ మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్త,అంటరానితనానికి వ్యతిరేకంగా,జోగిని మరియు దేవదాసి వ్యవస్థల నిర్మూలనకు కృషి చేశారని,అణగారిన వర్గాల ఉన్నతికి పాటు పడ్డారని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని,హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని అన్నారు.స్వాతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు, అసమానతలు, మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్సై షుకూర్, సూపరింటెండెంట్ నాగమణి,డీసీ అర్బి,ఐటీ,ఎస్బి, అడ్మినిస్ట్రేటివ్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు 75 న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి,మే 22 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాటుకో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో కల్వకుర్తి డివిజన్ క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసినట్లు కల్వకుర్తి డివిజన్ జిల్లా ఉపవైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీమ తెలిపారు. వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బలవర్ధకమైన పౌష్టిక సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలని పోషక విలువలు బలవర్ధకమైన ఆహారం వారికి అత్యంత అవసరమని అన్నారు. ఒకవైపు మందులు ఒకవైపు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండుటకు శరీరం సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ, డాక్టర్ మదన్ కుమార్, రమణారెడ్డి, టి భి సూపర్వైజర్ శరత్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది టీబీ నోడల్ పర్సన్స్ మరియు క్లస్టర్ సిహెచ్ ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ మంత్రి

## నాగం జనార్ధన్ రెడ్డి జన్మదినం

- జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి






**నాగర్ కర్నూల్ - మే 22 ప్రజా జ్యోతి** మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి నాగం జనార్ధన్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరయ్యారు.తన పుట్టిన రోజు సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో రోగులకు పంపిణి చేసి,శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నాగం జనార్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జూరాల ప్రాజెక్టుకు వరద

- 3 గేట్లు ఎత్తివేసి శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల



**నాగర్ కర్నూల్, మే 22.ప్రజా జ్యోతి** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో పీజేపీ అధికారులు 3 గేట్లు ఎత్తి శ్రీశైలం జలాషాయంలోకి నీరు విడుదల చేస్తున్నారు.జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.65 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.404 టీఎంసీలుగా ఉందని అధికారులు చెప్పారు.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, మే 22 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన రజియా బేగం గుండెపోటుతో రాత్రి మరణించారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వారి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి 7000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశం పుల్లారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కంకాల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, నరేష్ గౌడ్, గొడుగు చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, రవి గౌడ్, రహీం, ఉన్నారు.

# కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ప్రకటించాలి



- కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలి
- ఫాతీమ ఆర్ఓబి, కాజీపేట బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.





హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 22, ప్రజాజ్యోతి : ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్ఓబి, కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





ఖానాపురం మే 22 (ప్రజా జ్యోతి) : మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లాల వద్ద రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయి. భారీ వర్షం తో కల్లాలు పూర్తిగా జలమయమై 24 గంటలు గడుస్తున్న ఇటువైపు అధికారులు, గెలిచిన ఎమ్మెల్యేగాని రైతులను పరామర్శించకపోవడం దురదృష్టకరం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అటు పాలనపై ఇటు రైతుల ధాన్యం కొనుగోలుపై చిత్తశుద్ధి లేదు. కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల అడ్డాగా మార్చి రైతులను నిండా ముంచుతున్నారు. తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేపట్టాలి వర్షాలు ముందస్తుగా వస్తున్నావని సమాచారం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో నేడు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం. జూట మాటలు, బోస్ మాటలకే పరిమితమైంది. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది వడగండ్ల వర్షం అకాల వర్షాలతో ఇప్పటికే 50% పంట రైతుల నష్టపోయారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం వైఫల్యంతో రైతులు కళ్ళల్లో ఆరబోసిన ధాన్యంతో నిండా మునిగారు. 420 హామీల్లో తడిసిన ధాన్యం సైతం కొంటామని నేడు చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులు పండించిన ధాన్యంలో బస్తాకు మూడు, నాలుగు, కేజీల కోత విధిస్తూ, ఒక క్వింటాకు 10 నుంచి 12 కిలోల ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మిల్లర్లు సిండికేట్లుగా మారి రైతుల సొమ్మును కష్టాన్ని పంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఖానాపురం మండల వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న కనీసం 50% ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా అర్థమవుతుంది.

ఇంతవరకు మండల స్థాయిలో అధికారులు,అధికార పార్టీ నాయకత్వం, స్థానిక ఎమ్మెల్యే తడిసిన ధాన్యాలను పరిశీలించకపోవడం సోషణీయం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు గానీ మయిచేర్ మిషన్లు గాని మౌలిక వసతులను గాని కల్పించకపోవడంతో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది ఎలాంటి తరుగు లేకుండా మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ మండల క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్,లుఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాలించాలి
- రక్షిత మంచినీటి ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే
- సురక్షితమైన మంచినీటితో రోగాలకు చెక్ పెట్టొచ్చు
- దుర్గమ్మ దేవికి ప్రత్యేక పూజలు.
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





రాయపర్తి, మే 22, ప్రజాజ్యోతి : ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తి మండలంలోని మురిపిరాల, ఆర్%ఇ%ఆర్ కాలనీ గ్రామాలలో శుక్రవారం పర్యటించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిసి పర్యటించారు. ఈ సందర్భంగామొరిపిరాల గ్రామంలో నూతనంగా సి.సి నిర్మాణ పనులను,రోడ్ పనులను స్థానిక ప్రజలతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం శివరాంపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించీ, మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరి పైన ఆ దుర్గమ్మ తల్లి కృపాకటాక్షాలు ఉండాలని నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనకు ఆశీస్సులు ఇవ్వాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు తీసుకు రావాలని అన్నారు, రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అరులందరికీ అందిస్తామని, పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈ రెడ్డి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాది కార్యదర్శి జిల్లా సుధీర్ రెడ్డి,జిల్లా నాయకులు నంగునూరు అశోక్ , కూన్నూరు గోపాల్ రెడ్డి, జినుగు రత్నాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, వరధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ కాజా మియా, ఇంటి దగ్గర అమ్మాయిలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ పార్టీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి జీఎం




భూపాలపల్లి రూరల్, మే22 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్‌ను స్థానిక మంజూర్ నగర్ ఆఫీసర్స్ క్లబ్‌లో భూపాలపల్లి సింగరేణి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సింగరేణి ఏరియా క్లబ్బులో వివాహానికి కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక జీయం రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఇరువురూ కొంతసేపు సింగరేణి ప్రస్తుత స్థితి గతులను గురించి చర్చించారు. రాబోయే కాలంలో భూపాలపల్లి సింగరేణి ఏరియాలో తీసుకొనే అభివృద్ధి కార్యక్రమాల గురించి జియం ప్రొఫెసర్ కోదండ రామ్ కు వివరించారు.

## విద్యుత్ ఘాతానికి ఎనిమిది దుక్కటి ఎడ్లు మృతి



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కోరిపల్లి లింగారావు, మేసినేని లక్ష్మాకర్ రావు, పిడుగు శ్రీనివాస్, పిన్నింటి ప్రభాకర్ రావు,కొరుపెల్లి ప్రవీణ్ రావు, కొరిపెల్లి తిరుపతిరావు, వేసినేని సంపత్ రావు, బొమ్మపూర్ గ్రామానికి చెందిన కోడెల చంద్రయ్యలకు చెందిన ఎనిమిది దుక్కటి ఎడ్లు గురువారం ఉదయం బొమ్మాపూర్ శివారులోని వంట చేలలో విద్యుత్ ఘాతానికి బలై మరణించాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వైర్లు కిందికి ఉండడంతో తమ ఆరు లక్షల విలువచేసే దుక్కిటి ఎడ్లు మరణించాయని రైతులు లబోదిబోమంటున్నారు. వెంటనే ప్రభుత్వం తమకు సహాయం అందించాలని కోరుతున్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



వరంగల్ సిటీ, మే 22 (ప్రజాజ్యోతి) : నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముతినేని రామమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు వెలిదే ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ మరియు హనుమాన్ భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు గంగు దేవేందర్, స్థానిక పెద్దలు బజ్జూరి మోహన్ రావు, అంకాల శ్రీనివాస్, నరేష్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, వనం బాబురావు, గుండు శివ, కొందోజు రాజేందర్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెలను కలిసిన బిజెపి నాయకులు



పరకాల,మే 22, ప్రజా జ్యోతి : అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41రూ .కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్న సందర్భంగా వరంగల్‌లో బిజెపి జాతీయ నాయకులు, మల్కాజిగిరీ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని గురువారం రోజు పరకాల మీదుగా సరస్వతీ పుష్కరాలకు కాళేశ్వరం వెళుతున్న నేపథ్యంలో పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద వారికి ఘనంగా స్వాగత తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమము జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, పరకాల రూరల్ మండలం అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, ఎర్రం రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, చిర్ర సారంగపాణి, భాసాది సోమరాజు, ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, ధర్నా సునీల్, కందుకూరి గిరిప్రసాద్, గాజుల రంజిత్, సారంగా నరేష్, పల్లెబోయిన భద్రయ్య, చంద్రిక అశోక్, సంగీత, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి



– ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

పరకాల,మే 22, ప్రజా జ్యోతి : గత మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోదించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం,నోటు బుక్స్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు విద్యాభోదనలో నూతన మెలకువల పై స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, యం.ఆర్.పి లు బిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి తదితరులు శిక్షణ ఇచ్చారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 22, ప్రజా జ్యోతి : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్ ఎన్ఐటి వద్దకు చేరుకోగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ, మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఎన్ఐటి అతిథి గృహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమావేశమయ్యారు.

## పిడుగుపాటుతో మృతి చెందిన గొర్లకాపర్ల కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి



- భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్

ఖానాపురం మండలం మే 22 (ప్రజా జ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం ఓటాయి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షం, పిడుగు పాటుతో గొర్ల కాపరి ఏషబోయిన చేరాలు యాదవ్ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన గొర్ల కాపరి ఏషబోయిన చేరాలకు ప్రభుత్వం తరపున పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,1994 లో గొర్ల కాపర్ల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 559, 1016 జీవోలను ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, ఆవేదన వ్యకం చేశారు. వెంటనే గొర్ల కాపరులకు ఇచ్చిన జీవోలను అమలుపరచాలని, రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుతో మరణించిన ప్రతి గొర్ల కాపరి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకలను అందించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, మే 22 ,ప్రజా జ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎండీ యాకుబ్ కుమారుడు ఎండీ బషీరోద్దీన్ – సానియా వివాహ వేడుకలు వర్ధన్నపేట మండలం కక్కిరాలపల్లి గ్రామంలో గురువారం జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,స్థానిక నాయకులు అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ వెంకటాచారి మాజీ సర్పంచ్ పెద్దాపురం, యూత్ నాయకులు సాంబాశివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపెట్టాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శిస్తే సహించేది లేదు.

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్.




రాయపర్తి, మే 22, ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షత న గురువారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ బుధవారం తొర్రూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు గెలిచినా ప్రతి ఎన్నికలలో మా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి డబ్బులతో గెలిచినట్టు తెలిపారని ఎర్రబెల్లి దయాకర్ రావు వర్దన్నపేట నియోజకవర్గం నుండి 03 సార్లు ఎమ్మెల్యే గా, వరంగల్ నుండి 01 సారీ ఎంపీ గా గెలిచినా సందర్భంలో ఈ ఝాన్సీ రెడ్డి ఎవరు, ఎక్కడ ఉన్నారు. ఇప్పటికి అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము ఉంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలను గెలవడం లో పోటీ పడండి. ఇప్పటికైనా ఎమ్మెల్యే నియోజకవర్గం లో భారీ మెజారిటీ తో గెలిచినం అని చెప్పుకొని తిరుగడం కాదు నియోజకవర్గం లోని రైతుల వడ్లు కల్లాలలో ఉన్నాయి సమయానికి కొని, అభివృద్ధి పనులు చేసి చూపండి. ప్రతి సారి మా నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికులుగా పనిచేయానికి ఎప్పటికి సిద్ధంగా ఉంటాము, ప్రజల పక్షాన కొట్లాడటానికి సిద్ధంగా ఉన్నాం అని మరొకసారి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ సర్పంచ్ లు చిన్నల లక్ష్మి నారాయణ, గజావెల్లి ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, కంది ప్రభాకర్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి కూలిన పెంకుటిల్లు

### ఆదుకోవాలని బాధితుడి వేడుకలు



తుంగతుర్తి, మే 22,(ప్రజా జ్యోతి): బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన ఆకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన ఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే వెంపటి గ్రామానికి చెందిన వెలిశాల వెంకన్న కూలినాలి పనిచేసుకుంటూ కుటుంబానికి పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కురిసిన అకాల వర్షానికి పెంకుటిల్లు పూర్తిగా కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఉంది. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, అధికారులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకో వాలని కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చండూరు మే 22 (ప్రజా జ్యోతి): చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి ఉ



త్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఉదయం ఆంజనేయ స్వామి విగ్రహానికి అర్చకులు పున్న వేణు మంత్ర ప్రదేశాలతో విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన (వితరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి శేఖర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, కళ్ళెం సురేందర్ రెడ్డి, నల్ల కృష్ణయ్య, చొప్పించి లింగయ్య, పాశం నర్సిరెడ్డి, కారింగు శ్రీనివాసులు, కారింగు చంద్రశేఖర్, సామ ప్రవీణ్ రెడ్డి, సామ రాంరెడ్డి, పాశం వెంకట్ రెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, చొప్పరి నరసింహ (ఎల్ఐసి) సామ సత్తిరెడ్డి, చొప్పరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలి..!

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఉద్యమకారుల వినతి

మిర్యాలగూడ,మే 22,( ప్రజాజ్యోతి ): నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఎంపికలో తెలంగాణాఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణాఉ ద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ ఫోరం అధ్యక్షుడు నల్లగంతుల నాగభూషణం కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)కి పోరమ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజే శారు . తెలంగాణ ఏర్పాటు కోసం మలిదశ,




తొలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.వచ్చే నెల 2న ఎంపిక చేయనున్న రాజీవ్ యువవికాసం జాబితాలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయడంతో పాటు గృహ నిర్మాణం,సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్, డాక్టర్ రాజు, కిష్టయ్య, దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్,కొత్తపల్లి సైదులు, శ్రీధర్,బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలి

### రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

కోదాడ టౌన్, మే 22 (ప్రజా జ్యోతి): వేసంగి సీజన్లో ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం కోదాడ పట్టణంలో ఆర్డీవో సూర్యనారాయణ ను రైతులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కోదాడ పిఎసిఎస్ పరిధిలోని గ్రామాలైన కోదాడ, కొమరబండ, తమ్మర, గుడిబండ,తొగర్రాయి, గణపవరం, కూచిపూడి గ్రామాలలో కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 2 కోట్ల 25 లక్షల రూపాయలు బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని కొనుగోళ్లు పూర్తయి 20 రోజులు కావస్తున్న నేటి వరకు రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ కాలేదు అన్నారు. వానాకాలం సీజన్ లో కూడా రైతు భరోసా రాని రైతులు ఉన్నారని ఇప్పటివరకు మూడున్నర ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇచ్చారని రైతులందరికీ బోనస్ తో పాటు రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కనగాల కొండయ్య, మునగా రాంప్రసాద్, కొండ సురేష్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణ దాతకు...' 2025- రక్తదాత పురస్కారం '

### 20సార్లు రక్తదానం చేసిన సామ మధు

### సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పురస్కారం అందజేత

మిర్యాలగూడ, మే 22, ( ప్రజాజ్యోతి ): ప్రాణాపాయ స్థితిలో ఉన్నామంటూ ఎవరు ఏ సమయంలో ఫోన్ చేసినా... పరిగెత్తుకుంటూ వెళ్లి తన రక్తాన్ని దానం చేసి వారి ప్రాణాలను నిలపడంలో ఆ యువకుడు ముందుంటాడు... తానే



కాకుండా తన తోటి మిత్రులను కూడా రక్తదానం చేయాలంటూ ప్రోత్సహించడం లో ముందుండి వారి చేత రక్తదానం చేయిస్తుంటాడు... అతని స్వచ్ఛంద సేవకు మెచ్చి మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ 2025- రక్తదాత పురస్కారాన్ని అందజేసింది. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామా మధు. సామాజిక సేవ కార్యక్రమాల పట్ల ముందుండే మధు ఇప్పటివరకు దాదాపుగా 20 సార్లు స్వయంగా రక్తదానం చేయడమే కాక తన మిత్రులతో అనేకసార్లు రక్తదానం చేయించడంలో ముందున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా పాటిమట్ల గ్రామంలో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపకులు నవీన్ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవంలో భాగంగా రక్తదాతలకు పురస్కారాలను అందించారు. ఈ పురస్కారానికి మధు ఎంపిక



కావటంతో బుధవారం సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ల చేతుల మీదుగా మధుకు పురస్కారాన్ని అందజేయడం తో పాటు మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. పదిమందికి ఆదర్శంగా నిలిచిన మధు ఇలాంటి సేవలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. రక్తం కొరత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నరసింహారెడ్డి, సర్దార్ సర్వాయి పాపన్న ఈత కార్మిక యోజన సంఘం ఆలిండియా అధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన రక్త దాతలు, యువత పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయాలి

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### వానకాలం అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### చేయూత అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, మే 22,( ప్రజాజ్యోతి ): వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం ద్వారా పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా



అక్రమాలకు పాల్పడినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.గురువారం మిర్యాలగూడకళాభారతిలో చేయూత పథకం పై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల లాగిన్ లలో ఉన్న వివరాలనుఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలన్నారు. శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను కార్యదర్శులు బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ,ఇతర కేసులకు సంబంధించిన వారి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి లో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు . ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయి లో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన ,వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు.ఈ వివరాలన్నిం టినీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ నునిర్వహించాలని చెప్పారు. ఈ సదస్సులు చేయూత పెన్షన్ల అర్హత, నియమ నిబంధనలు, పెన్షన్లు పంపిణీలో పంచాయతీ కార్యదర్శులు పాటించాల్సిన నియమాలు, అథేంటికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. వీటితోపాటు రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని , రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని,ఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని,అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓశ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యవంతమైన సమాజం కోసం మహిళలు సంఘటితం కావాలి

మిర్యాలగూడ,మే 22, ( ప్రజాజ్యోతి ): మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యవంతమైన సమాజం కోసం నేడు మహిళలు సంఘటితమై స్త్రీలపై జరుగుతున్న




దాడులను ఎదుర్కొనేందుకు పోరాట మార్గం లో నడుచుకోవాల ని భారతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ లు అన్నారు. గురువారం మిర్యాలగూడ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్యసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలోఇచ్చినటువంటి అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలన్నారు. దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ లు మాట్లాడుతూ భారతీయ మహిళా సమైక్య గ్రామ గ్రామాన మహిళలను చైతన్యం చేసినందుకు కృషి చేస్తుందని అందుకు మహిళలుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం, సహాయ కార్యదర్శి ఎర్రమాధ సులోచన,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ,దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ పనులను పూర్తిచేసి సాగునీరు అందించాలి: గోద శ్రీరాములు

ఆత్మకూర్ ఎం మే 22 (ప్రజా జ్యోతి) పెండింగ్ లో ఉన్న బునాది కాలువ పనులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా




పనులు జరిగిన పూర్తిస్థాయిలో జరుగక సాగునీరు అందించకపోవడంతో ఈ ప్రాంత రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, బడ్జెట్లో నిధులు కేటాయించిన పనులు ప్రారంభించడం లేదని,వెంటనే పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆయన కోరారు.గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు.అంబోజు రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,మండల పార్టీ నాయకులు యాస బుచ్చిరెడ్డి,జల్ది రాములు, పాశికంటి లక్ష్మినరసయ్య, చెక్క దయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి,సుల్తాన్ పురుషోత్తం,సోలిపురం లింగారెడ్డి,ఎండి నయీమ్,బత్తిని లింగయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి...!

### - ఎస్ఎఫ్ఐదామరచర్ల మండల కార్యదర్శి వీరన్న

దామరచర్ల, మే 22,( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా



అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉ న్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

### కోదాడలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్, మే 22 (ప్రజా జ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, విశేషా అలంకరణ, నీరాజనా మంత్రపుష్పాలు, హనుమాన్







హెూమం, పూర్ణాహుతి, తిరొక్క పూలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీరంగాపురం లో గల ఆంజనేయ స్వామి దేవాలయం, వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఉన్న హనుమాన్ ఆలయం, కోదండ రామాలయంలో, బాలాజీ నగర్ లో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కనుల పండువగా నిర్వహించారు.కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. జైశ్రీరామ్, జై హనుమాన్, రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ జై ఆంజనేయ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి.అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జూకూరి అంజయ్య, సెక్రటరీ తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, బ్యాటరీ చారి ఎల్.ఎన్.రెడ్డి, ఓరుగంటి కృష్ణమూర్తి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్, మే 22 ( ప్రజా జ్యోతి): భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ






డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు లు అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామ శివారులోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ చైర్మన్ సాదినేని అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి దేవాలయానికి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, మల్లెల పుల్లయ్య, పత్తిపాక జనార్ధన్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వింత గొర్రె పిల్ల జననం

వలిగొండ మే22(ప్రజాజ్యోతి న్యూస్): మండలపరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి స్వామికి చెందిన గొర్రె కడుపులో గురువారం 8 కాళ్లతో ఉన్న వింత గొర్రెపిల్ల జన్మించి వెంటనే మృతి చెందింది. దానిని గ్రామ ప్రజలు బారులుగా వచ్చి వింతగా చూసారు.



# భారీ వర్షంతో కుప్పకూలిన పెంకుటిల్లు

– ఉండేందుకు నీడ లేక నిరాశ్రులుగా నిరుపేద కుటుంబం

– తక్షణమే ఇంద్రమ్మ ఇల్లు కేటాయించాలి





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 22.** బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపూర్ కాలనీలో బుధవారం కురిసిన భారీ వర్షానికి ఇస్లాంపూర్ కాలనీకి చెందిన ఎండి హైమద్ పెంకుటిల్లు కుప్పకూలింది గురువారం ఉదయం పూట కావడంతో ప్రాణం నష్టం జరగలేదని అదే రాత్రి పూట జరిగితే ప్రాణహాని కలిగేదని కుటుంబ సభ్యులు తెలిపారు తమకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు హాయ్ మధు కుమారుడు ఆటో నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడని ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కు సైతం గిరాకి లేక ఒక్కొక్కసారి పస్తులు ఉంటున్నామని తాము బతకడానికి కష్టంగా ఉందని అలాంటిది అదే రూములో ఉండాలంటే అదే చెల్లించే పరిస్థితి లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు తమకు కేటాయించాలని వారు కోరుతున్నారు.

# భూ భారతి సర్వే పనులను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** గురువారం లింగం పేట్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి సర్వే డెస్క్ పనులను ఆయన సబ్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద మండలంలోని 25 గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించడం జరిగిందని , అట్టి సదస్సులలో పలు సమస్యలకు సంబంధించి 4225 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో 4100 దరఖాస్తులను పరిశీలించి, సర్వే చేయడం జరిగాయని తెలిపారు. డెస్క్ వర్క్ ను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లు సమీక్షించి, సిబ్బందికి కీలక సూచనలు అందజేశారు. కామారెడ్డి టౌన్‌లోని సాందీపని కాలేజీ పరీక్షా కేంద్రాన్ని స్వయంగా సందర్శించి, అక్కడ ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా, పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి, శాంతి భద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# వరి ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** గురువారం సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామంలో ఐ.కే.పి. ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఆకాల వర్షాలు కురియడం వలన ధాన్యం తడిసి పోయే పరిస్థితులు ఉన్నాయని, రైతులకు టార్పాలిన్ లు అందజేయాలని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా లారీల్లో సంబంధిత మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ నెల చివరి నాటికి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రం ఇంచార్జీ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, తహసీల్దార్ గంగా సాగర్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, మహిళా సంఘం సభ్యురాల్లు, రైతులు పాల్గొన్నారు.

# జాగృతి రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో శ్రీ రేణుకఎల్లమ్మ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జాగృతి రాష్ట్ర యువ అధ్యక్షుడు సంపత్ గౌడ్ కు గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు యాదాగౌడ్,జనరల్ సెక్రెటరీ వంశీకృష్ణ గౌడ్,గౌడ సంఘం సభ్యులు,నాయకులు శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గౌడ్, సాయాగౌడ్, మచ్చేందర్ గౌడ్,మహేందర్ గౌడ్,సంతోష్ గౌడ్,యాదాగౌడ్, బాగారెడ్డి, బాబురావు,తది తరులు ఉన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జన్మదిన వేడుకలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** జిల్లా కలెక్టర్, కామారెడ్డి జిల్లాలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ జన్మదినం సందర్భంగా పుష్పాలంకరణ తో కలెక్టరేట్ నందు అధికారికంగా జరుపబడినది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రసంగిస్తూ భాగ్యరెడ్డి వర్మ జీవిత విషయాలను తెలుపుతూ వారు చేసిన సామాజిక కార్యక్రమాలను, ఆదిహిందూ ఉద్యమాన్ని ప్రారంభించి అణగారిన వర్గాల హక్కులు, గుర్తింపుల కోసం పోరాటం సాగించారనీ, గాంధీ తో కూడా సన్నిహిత సంబందాలు కలిగి వున్నారు అని , నిజాం ప్రభుత్వం లో అడ్వైసర్ కూడా పని చేశారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమానికి డి ఎస్ సి డి ఓ రజిత, ఎస్సి కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఇతర జిల్లా అధికారులు , జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, సహాయ సంక్షేమ అధికారులు , వసతి సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.



# భూంపల్లి రిజర్వాయర్ పరిశీలించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



**ప్రజా జ్యోతి (సదాశివ నగర్) మే 22** సదాశివ నగర్ మండలంలోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గం పంటలతో కలకలలాడేలా సస్యశ్యామలం చేసేందుకు ప్యాకేజ్ 21 22 23 మరమ్మతులు చేసేందుకు 23 కోట్లు నిధులు మంజూరు చేయించారు సదాశివ నగర్ మండలం భూంపల్లి రిజర్వాయర్ ను పరిశీలించి ప్రాజెక్టు వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు 23 కోట్ల నిధులు మంజూరు అయింది 145 ఎకరాలకు సాగునీరు ఇవ్వచ్చని అధికారులు చెప్పారు ప్రాజెక్టు పనుల పై రెండు సార్లు అసెంబ్లీ సమస్యను ప్రస్తుత విధించగా రెండు మూడు ద అబద్ధాలుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలిసి విన్నవించగా కాటేవాడి ధర్మారావుపేట్ మోతే రిజర్వేయర్ ద్వారా లక్ష ఎకరాల ఆయకట్ట సాగునీరు అందుతుందని అంతేకాకుండా గాంధారి మండలంలోన 1346 ఎకరాల మండల కేంద్రంలో 24 90 ఎకరాల రామారెడ్డి లో 864 ఎకరాల 20220 ఎకరాల రాజంపేటలో 2593 ఎకరాలు లింగంపేట్ లో 22.934 ఎల్లారెడ్డిలో 3200 నాగిరెడ్డిపేట్ మండలంలోని 3100 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు నిజాంబాద్ నుంచి వస్తున్న కొండ చెరువు ఏడవ లింకు ద్వారా 11.5 టిఎంసిల నీటిని ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయబడుతుందన్నారు ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి ఇంకా మూడు ఎకరాలు సేకరించాల్సి ఉందని సాగునీటి ప్రాజెక్టు పూర్తి పనులు చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు అవసరమైతే 500 మంది రైతులతో ముఖ్యమంత్రిని కలిసి ఫైనల్ అప్రోవాల్ తీసుకువచ్చే బాధ్యత నాది అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

– జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్ – పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి

– నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి – జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన (11) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ. పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రామారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై యన్. లచ్చీరామ్, ఎల్లారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, ఎండి,సిద్దికె, భిక్నూర్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఏ. మల్లారెడ్డి, పెద్దకొడపగల్ పోలీస్టేషన్ ఏఎస్సై, రాములు, మాచారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, బి. నర్సింలు, గాంధారి పోలీస్టేషన్ ఏఎస్సై, పి. గణేష్, పిట్లం పోలీస్టేషన్ ఏఎస్సై, యల్. లింబద్రి , నాగిరెడ్డిపేట్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఉమేష్, దోమకొండ పోలీస్టేషన్ ఏఎస్సై, సుబ్రమణ్య చారి, తాడ్వాయి పోలీస్టేషన్ ఏఎస్సై, సంజీవ్, హన్మగౌడ్ (ఇంటలిజెన్స్ లో ప్రస్తుతం) లు ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ చిహ్నాలను అలంకరించి శు భాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

ఈ సందర్భంగా

**ఎస్పీ మాట్లాడుతూ..!**

పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.

ఈ కార్యాక్రమంలో డిఎస్పీలు మదన్లాల్, యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వు ఇన్స్ పెక్టర్లు సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో దళిత భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** దళిత వైతాళికులు,సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.పీ భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తిదాయక జీవితం, దళితుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, సమాజంలో ఆయన పాత్రను వివరించారు. స్వాతంత్ర్యం రాకముందే దళితుల సమాన హక్కుల కోసం పోరాడి, అనేక దళిత బాలికల పాఠశాలలు స్థాపించి వేలాది విద్యార్థులకు విద్య అందించిన మహనీయుడని గుర్తుచేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు మదన్లాల్ , యాకూబ్ రెడ్డి , ఏఓ ఎండి. అప్సర్ , సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి):** నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు,కమిటీ సభ్యులు,నాయకులు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నాడైనా నేడైనా ఏనాడైనా పేదోడి సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేదవాడి సొంతింటి కల ఊహగానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలో 389 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాని,90 మంది లబ్ధిదారులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా అతి త్వరలో మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని,నా ఊపిరున్నంతా వరకు ప్రతి పేదోడి అభివృద్ధికి కృషి చేస్తానని,ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు గాని,కమిటీ సభ్యులు,నాయకులు ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ విధివిధానాలను అనుసరించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్, తహశీల్ధార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ ప్రభాకర్ చారీ, ఏల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,నర్సింహా రెడ్డి, ఇమాం, సుధాకర్,సురేందర్ గౌడ్, శ్రీరామ్ గౌడ్, ఏల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 6 వేల 986 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసాం

– ఏపీఎం జగదీష్ కుమార్

**నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో 6 వేల 986 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసామని ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేయడానికి 11 కేంద్రాలను ఏర్పాటు చేశామని ,ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు గురువారంతో పూర్తి అయిందని,మండలంలో ఆయా కొనుగోలు కేంద్రాలల్లోని 10,954 మంది రైతుల నుంచి 69,861 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించినట్లు ఏపీఎం తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం





**నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుకా మాత ఆలయం 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణాన్ని రమణీయంగా నిర్వహించారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణమహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్బంగా దేవత ఉత్సవ మూర్తులను వేద పండితుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి రేణుకా మాతల కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మనోత్తముల వేద ప్రవచనాల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ జాతరను జయప్రదం చేద్దాం

## రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు

## హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి

## టీయూడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )
తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ వేడుకల పోస్టర్ ను గురువారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు యూనియన్ ప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు.
తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయా లని టీయూడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. టీజేఎఫ్ ఆవి ర్భావ దినోత్సవం ఈనెల 31 వ తేదీన 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని కోరారు. 2001 మే నెలలో తె లంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజేఎఫ్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ఆనాడు



ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిల బడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎ ఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు , పూర్తి అవుతున్న సందర్భంగా హైదరా బాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీ ల ముఖ్యులు హాజరవుతారన్నా రు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్న లిస్టు సోదరులు హాజరుకావాలని కోరారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ యూనియన్ జిల్లా నాయకులు గోపాల్ గౌడ్,ప్రకాష్,పాపన్నపేట శ్రీనివాస్,రాఘవులు,సంగమేశ్వర్, హమీద్, సుబ్రహ్మణ్యం, వంశీ, శ్రీకాంత్,కార్తీక్, ఫణి,జనార్దన్,కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ నాయకులు సుప్రభాత్ రావు, బొజ్జ పవన్, ఉప్పుల రాజేష్, గంగాధర్, మహేష్, తాహేర్ లతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి).
జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు





సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ముందుగా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షణ చేసి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగవంతం గా కొనుగోలు జరపడం ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమెదక్ జిల్లా ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. ఈరోజు వరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.22 లక్షల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను అదనంగా సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట జిల్లాకు మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉంచామని చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30 వెయ్యి మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

# కాంగ్రెస్ ది రైతు సంక్షేమ ప్రభుత్వం

సిద్ధిపేట( ప్రజా జ్యోతి )
రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సాధించింది అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణా అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణా అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడిన ప్రభుత్వం అని అన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్న ధాన్యం డబ్బులు రైతుల బ్యాంకుల ఖాతాలో జమ కావాలి అన్న రైతులు ఎదురుచూసేవారు అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి ఎదురుచూపులకు తావు లేకుండా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన తక్కువ



రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులను జమ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెల్లుతుంది అని అన్నారు. కెసిఆర్ పాలనలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోడ్డు పైకి వచ్చి ధర్నాలు నిరసనలు చేస్తేనే గాని కొనుగోలు చేయలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాలను కూడా కొనుగోలు చేసింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సుఖసంతోషాలతో ఉ న్నారు అని అన్నారు. సన్న రకం ధాన్యం కూడా కొనుగోలు చేసి సన్న ధాన్యానికి ఇస్తామని చెప్పినట్లుగా 500 రూపాయలు బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి రైతుల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ పార్టీలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు మరో పదేళ్లపాటు దీవించాలి అని అన్నారు. ధాన్యం కొనుగోలు తొందరగా పూర్తి చేసిన అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ స్టేట్ మైనారిటీ సెక్రటరీ హర్షద్. నాజ్ఞ. అనిల్ పాల్గొన్నారు

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చేర్యాల మే22 (ప్రజాజ్యోతి):
శ్రమజీవుల పక్షాన నిలబడి సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శాఖ సీపీఐ 2వ మహాసభకు బండారి సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సభకు అందె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల కార్మికులకు భద్రత కరువైందన్నారు. కష్టాన్ని నమ్ముకుని ప్రజా పంపిణీ వ్యవస్థను ముందుకు తీసుకు పోవడంతో హమాలీ కార్మికుడే కీలకమని అన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందన్నారు. శ్రమజీవులకు ఏ కష్టం వచ్చినా కష్ట జీవుల కమ్యూనిస్టు పార్టీగా




సీపీఐ నాటి నుండి నేటి వరకు అండగా నిలబడుతూ 100సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ అని అన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామంలో ఉన్న బీటీ రోడ్డు ధ్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురైన అనేక సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆకునూర్ నుండి రాంపూర్, నర్సాయపల్లి వయా చేర్యాల వరకు డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయాలన్నారు. రాంపూర్ నుంచి కొత్త దొమ్మాట క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి ఉదయం సాయంత్రం పూట బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. రాంపూర్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక సీపీఐ గ్రామ కార్యదర్శిగా బండారి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మలిపెద్ది నాగభూషణం, బండారి కనకయ్య, కోశాధికారిగా రంగు శంకర్, సోషల్ మీడియా అధ్యక్షునిగా చెట్టే అనిల్, ప్రచార కార్యదర్శిగా బండారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా బొప్పనపల్లి బాలేషా, బండారి రాజయ్య, బండారి చంద్రయ్య, మేక కుమార్, బొప్పనపల్లి బాబు, లు ఎన్నికయ్యారు.

# ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం

నంగునూరు ( ప్రజా జ్యోతి)
సిద్దిపేట జిల్లాలోని తిమ్మాయిపల్లి కోనయిపల్లి, బంద రం గ్రామంలోని శివార్ల లో 74 అడుగుల గరుడ ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు పంతులు శ్రీపాద శర్మ ఆధ్వర్యంలో ఉదయం కాళీమాత పూజ, కాళీమాత ఆవాసనం, గరుడా ఆంజనేయ వేద మంత్రాల మధ్య ప్రాణప్రతిష్ట బాలి, పూర్ణాహుతి పలు పూజా కార్యక్రమాలు, భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీశ్రీ శ్రీ వీర ధర్మజ స్వామి పీఠాధిపతి గారిచే భక్తులకు ప్రవచనాలు, గుడి విశిష్టత హైందవ ధర్మం విశిష్టత గురించి భక్తులకు బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజగ%శీ% నర్మదా-



రవీంద్ర ప్రసాద్, పురోహితులు శ్రీపాద శర్మ పలు గ్రామల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు,భక్తులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చేర్యాల, మే 22(ప్రజజ్యోతి):చేర్యాల పట్టణంలోని నేతాజీ రోడ్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారికి పాలు,వివిధ రకాల పండ్లతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.సాయంత్రం పల్లకి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా హన్ మాన్ జయంతి

## సర్వశాస్త్ర పారంగతుడు

## రామాదూత ఆంజనేయుడు

## స్వామి శిష్యుడు జూల కంటి సంఘమేశ్వర్

కొల్చారం (ప్రజాజ్యోతి )
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రమైన కొల్చారం లో శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి శిష్యుడు జులకంటి సంగమేశ్వర్. సంధ్య దంపతుల చేత బస్టాండ్ వద్దగల ఆంజనేయ స్వామికి సింధూర లేపనం కోలాచాల



కృష్ణ శర్మ వేదమంత్రముల మధ్య నిర్వహించారు. అలాగే గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ పాత ఇంటివద్ద గల హనుమాన్ ఆలయం లో తిమ్మన్నగారి సాకేత్ కుటుంబ సభ్యులచేత సింధూర లేపనం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సంఘమేశ్వర్ మాట్లాడుతూ దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయన్నారు. భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాహలుడు, బుద్ధిశాలి, కపిశ్రేష్టుడు, సర్వశాస్త్ర పారంగతుడు, స్వామిభక్తి పరాయణుడు, రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం, రామాయణం, పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉందన్నారు. తదుపరి తీర్థం, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలొ ర్యాగల్ల వీరయ్య, రాజిరెడ్డి సంజీవ్ రావు, చెన్నయ్య, అరుగొండ అశోక్, భాస్కర్,సిద్దిరాములు, చంద్ర శేఖర్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్తకు ఘన నివాళి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

హౌమెదక్ (ప్రజాజ్యోతి), 22 మే :
దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆదర్శమైన జీవితాన్ని. స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలోని సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య



అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ఎం.వి. భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ సేవలను కొనియాడారు. హైదరాబాద్ ఉన్న సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి పునాదులు వేశారని గుర్తు చేశారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న దేవదాసి వ్యవస్థ, జోగిని వ్యవస్థలపై అవిశ్రాంత పోరాటం చేసి వాటి రద్దుకు నిజాం నవాబులను ఒప్పించిన ఘనత భాగ్యరెడ్డి వర్మదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ ,కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడ్పల్ కొచ్చేరు బంగారు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

సిర్గాపూర్ మండలం మే 22(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ శివారులోని కొచ్చేరు బంగారు కట్ట మైసమ్మ మందిరం, విగ్రహ ప్రతిష్టాపన గురువారం గ్రామ పెద్దలు,



గ్రామస్థులు కలసి మందిరం ఏర్పాటు చేసి కొత్త విగ్రహ ప్రతిష్టాన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఈ కొచ్చేరు బంగారు కట్టమైసమ్మ మహిమగళ్ళ అమ్మవారని పూర్వికుల నుండి బంగారు మైసమ్మగా పూజించి మొక్కులు తీర్చుకుంటారు. కరువు కాలంలో దొంగలు వారిని కోసి రాత్రికి దోగాలించడానికి వచ్చిన వారిని పొలాల్లో అలాగే ఉంచి గ్రామస్థులను పట్టించిందని పెద్దలు చెప్తుంటారు. అలాగని ఈ మైసమ్మను మహిమగళ్ళ కొచ్చేరు కట్ట మైసమ్మగా భక్తులు పూజించి నీవేద్యలు తీర్చుకొని పూజిస్తారు.

# హనుమాన్ జయంతిలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ



చిన్నకోడూర్ ,మే 22 (ప్రజాజ్యోతి):
మండల పరిధి చంద్లాపూర్ గ్రామంలోని హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్వాముల విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలు పండ్లు పలహారాలు స్వామి వారికి సమర్పించారు..
స్వాములందరూ ప్రజలు ఎల్లవేళలా హనుమాన్ ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడుతున్న అకాల వర్షం

**- వరి ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**



**తాండూర్ మే 22 ప్రజా జ్యోతి :** గత 30 రోజులుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పంట కోత నుండి వరి ధాన్యమును ఎండబెట్టి తూకం కోసం సిద్ధం చేసిన సమయం వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని అంతారం గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండబెట్టి గోనెసంచుల్లో తూకం కోసం నిలువచేసిన వడ్లు అకాల వర్షంతో నాని ముద్దాయి పోయాయాని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఎప్పుడు వస్తారో తెలియదు ఎప్పుడు కొంటారో అని ఆరబెట్టిన వరి ధాన్యమును భద్రపరిచిన చోటనే అకాల వర్షంతో నాని పోయాయాని మీడియా ముందు చెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం ఎంత కాలం ఎదురు చూడాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పక్షం రోజులలో వర్షాకాలం రావడం పంటలు వేసుకోవడానికి పొలాలను సిద్ధం చేసుకోవలసి ఉంటుందని చెప్పారు. ఇప్పటికీ కూడా వరి ధాన్యం కొనుగోలు చేయకపోతే ఎవరికి చెప్పుకోవాలో అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పాక్‌తో శాంతి చర్చలు, సొంత పౌరులను ఎంకౌంటర్ అనాగరికం

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ మే 22(ప్రజా జ్యోతి) :** శాంతి చర్చలకు మేము సిద్ధం అని నాలుగు సార్లు ప్రభుత్వానికి చెప్పినప్పటికి, స్వంత భారత దేశ పౌర సమాజం మొత్తం శాంతి చర్చలు జరపాలని కోరుతుంటే వాటిని పెదచేవిన పెట్టి ఉగ్రవాదులను మన దేశంలోకి పంపించి భారతీయులను చంపినా వారితో శాంతి చర్చలు చెయ్యడం మోడీ కి పాక్ పై ప్రేమ భారతీయుల పై ద్వేషం కనిపిస్తుందని ఇప్పటికైనా బీజేపీ ఆర్ ఎస్ ఎస్ లో పనిచేస్తున్న వారు ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టుల్తో చర్చలు ప్రారంభించాలని,ఆపరేషన్ కాగార్ ను నిలిపివెయ్యాలని నేడు జగత్గిరిగుట్ట చివరి బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. మోడీ, అమితాషా తన మిత్రులైనా ఆధాని,అంబానీలకు గుట్టలో ఉన్న ఖనిజాలను దారదత్తం చెయ్యడానికి మావోయిస్టు ల పేరుతో అక్కడి గిరిజనులను ఖాళీ చేయించడానికి,ఆపరేషన్ కాగార్ ను అమలు చేస్తున్నారని పర్యావరణం కాపాడబడాలంటే, ఆదివాసీలను రక్షించుకోవాలంటే కాగార్ ను నిలిపివేయ్యాల్సిందేనని అన్నారు.మావోయిస్టులను ఏరివేయ్యాకలరని కానీ వాటి సిద్ధాంతం అయ్యిన దోపిడీ లేని సమాజం అనే ఆశయం ను తుడిచివేయ్యాలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,జర్నలిస్ట్ వెంకట్,సిపిఐ నాయకులు దుర్గయ్య,సహదేవరెడ్డి,ప్రజానాట్యమండలి బాబు, సామెల్, రవి, ముసలయ్య,బాబు,ఆశయ్య,సైదులు కృష్ణ,జంబూ, తదితరులు పాల్గొన్నారు.

# సౌజన్య కాలనీలో 23 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో బీటీ రోడ్ల నిర్మాణం

**- సౌజన్య కాలనీలో బీటీ రోడ్ల నిర్మాణ పనుల్లను ప్రారంభిస్తున్న బానుక నర్మద ,అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ..**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ మే 22, (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని బోయినపల్లి ఒకటవ వార్డ్ సౌజన్య కాలనీలో కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో రూపాయలు 23 లక్షలతో బిటిరోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారు ఈ కార్యక్రమానికి గురువారం కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినే టెడ్ సభ్యురాలు బానుక నర్మద, అంతర్జా తీయ వెటరన్ క్రీడాకారుడు, మాస్టర్స్ అథిలిటిక్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌజన్య కాలనీ వాసులు బానుక నర్మద గారిని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జాతీయ మాస్టర్స్ అథిలిటిక్ అసోసియేషన్ కార్యదర్శి %ష్ట్ర% . ప్రభుకుమార్ గౌడ్ , కాలనీ సభ్యులు ఎస్ ఎల్ ఎన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి, రాయల్లా కుమార్,శ్రీనివాస్ రెడ్డి,సంతోష్,శ్రీధర్ రెడ్డి,పవన్,నరసింహ రెడ్డి గార్లు ,బిజెపి వార్డ్ అధ్యక్షులు రాకేష్ , బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గున్నారు

# ఆంజనేయుడిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ కావాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- హనుమాన్ జయంతి సందర్భంగా చౌడమ్మ గుట్టలో ప్రత్యేక పూజలు**

**- ఎమ్మెల్యే శంకర్, అనురాధ దంపతులకు ఆశీస్సులు**





**నందిగామ, మే 22(ప్రజాజ్యోతి) :** ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే శంకర్ ఆయన సతీమణి అనురాధ తదితర కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు పురోహితులు ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశనిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమ సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుం టున్నాను అని అన్నారు. ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో కూడా ఆంజనేయుడి నామాన్ని స్మరిస్తే ధైర్యం వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట మాణిక్యం తదితరులు ఉన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా కటాక్ష సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 22 (ప్రజా జ్యోతి) :** వనస్థలిపురం గణేష్ టెంపుల్ రోడ్డు లోని ప్రశాంత్ నగర్ లో కటాక్ష సిల్క్స్ షోరూం గురువారం చక్కటి వ్యాఖ్యానం చిరునవ్వు సమయస్ఫూర్తితో యాంకరింగ్ రంగంలో రాణిస్తున్న ప్రముఖ యాంకర్ సుమ కనకాల ముఖ్య అతిథిగా విచ్చేసి కటాక్ష సిల్క్స్ షోరూం నిర్వాహకులు చింతల నరసింహ, మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్, శ్యాంసుందర్, స్టోర్ మేనేజర్ రాజేష్ లతో కలసి ఆమె జ్యోతి ప్రజ్వలన గావించి షోరూమ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమా కనకాల మాట్లాడుతూ వనస్థలిపురం లాంటి పెద్ద ఏరియాలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని, కస్టమర్లకు నాణ్యతతో కూడిన వస్త్రాలను అందరికీ అందుబాటు ధరల్లో అందిస్తూ కస్టమర్ల ఆదరాభిమానాలు చూరగొణాలన్నారు. ఈ అవకాశాన్ని వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు చింతల నరసింహ మాట్లాడుతూ స్థానం మొదట నుండి టైలరింగ్ వృత్తిలో కొనసాగుతూ నేడు కంచి షాపింగ్ మాల్ పెద్దపల్లి నిర్వాహకులు సహకారంతో మొదటి బ్రాంచ్ ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. గంజి స్థాయి నుండి బెంజి స్థాయి వరకు అందరికీ అందుబాటు ధరల్లో తమ వద్ద నాణ్యతతో కూడిన వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. క్రింది ఫ్లోర్ లో 500 నుండి 3000 రూపాయల వరకు వస్త్రాల ధరలు అందుబాటులో ఉంటాయని, పై ఫ్లోర్ లో 3000 రూపాయల నుండి 3 లక్షల రూపాయల వరకు అందుబాటు ధరల్లో ఉంటాయని ఆయన తెలిపారు.

# అక్రమ తవ్వాకాలకు వెనకాడని నాపరాతి ఘనుడు!





**- అధికార పార్టీలోకి మారుతూ అక్రమాలు**

**- నిత్యం రాకపోకలు సాగే లింకు రోడ్డు మూసివేత!**

**- పార్టీ పేరు బదునాం చేస్తున్నావంటూ కాంగ్రెస్ పెద్దల ఆగ్రహం**

**తాండూరు, మే 22 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ఓగిపూర్, కరణ్ కోట్ గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమంగా గనులెత్తవ్వకాలు చేపడుతున్నాడు ఓ ఘనుడు. తాండూర్ ప్రాంతం నుండి కర్ణాటక రాష్ట్రం చత్రసాల అనే గ్రామానికి వెళ్లేందుకు లింక్ రోడ్డు రహదారి కొన్ని దశాబ్దాల క్రితం నుండి ఉంది. అక్కడ తన భూమి ఉందని సర్వేనెంబర్ 129 ప్రభుత్వ భూమిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాప రాతి ఘనుడు తన సొంత పట్టా భూమి అంటూ ప్రైవేటు కొలతలు చేయించుకుని డబ్బులకి వస్తున్న లింకు రోడ్డు తన భూమిలో ఉందంటూ అక్రమంగా నాపరాతి తవ్వకాల కోసం గత కొన్ని రోజులుగా భారీ యంత్రాల సహాయంతో తవ్వకాలు చేపట్టారు. లింక్ రోడ్డు గా ఉన్న రహదారిని నాప రాతి వ్యర్థాలతో రాళ్ల కుప్పలు వేసి ఏకంగా మూసి వేశారు.అట్టి రోడ్డును గతంలో ప్రభుత్వ నిధుల ద్వారా కంకర రోడ్డును కూడ నిర్మించారు. ఆ రోడ్డుకు ఇరువైపులా ఉండే నాపరాతి వ్యాపారులు సైతం కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి విశాలవంతమైన రోడ్డు అక్రమానికి గురవుతున్నదని ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. వ్యక్తిగత అవసరాల కోసం తాండూరు కు వచ్చే వాహన దారులు, ప్రజలు రోడ్డు మూసివేతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు. ప్రభుత్వ భూములలో అక్రమ తవ్వకాలను నిలిపివేయాలి. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నాపరాతి తవ్వకాలు చేపట్టిన వ్యక్తులపై చట్టమైన చర్యలు తీసుకొని అట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామంటూ కాంగ్రెస్ పేరు చెప్పుకొని అక్రమలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా కూడా మైనింగ్ శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# ఆపరేషన్ కగార్‌పై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడుకుందాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
- సిపిఐ ఆధ్వర్యంలో జనసేవదళ్ గోడపత్రిక విడుదల



**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి) :** ఆపరేషన్ కగార్ పై సమగ్ర న్యాయ విచారణ చేసి ప్రజలకు బహిర్గతం చేయాలని దేశాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. జనసేవ దళ్ శిక్షణ శిబిరం మే 26 నుండి 31 వరకు చేవెళ్ల పట్టణంలో జరుగుతున్నాయని ఆ శిక్షణ శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం ఇతర నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. నక్సలైట్లను ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు కనబడుతున్నాయి కానీ వారి సైద్ధాంతిక విషయాలు చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మార్క్సిజం లేని నిజం సిద్ధాంతం ఉన్నంతకాలం కమ్యూనిస్టులు కమ్యూనిజం ఉంటుందని దీనిని అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. ఉగ్రవాదుల కంటే ఎక్కువ నక్సలైట్ల మీద ప్రతీకార చర్యలకు పూనుకోవడం లేదా వారి అస్తిత్వాన్ని లేకుండా చేయాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉండడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అండగా నిలిచే కార్యకర్తలే జన సేవాదళ్ కార్యకర్తలని ప్రజలకు సేవ చేయడానికి ఈ సంఘం ఏర్పడినట్లు ఆయన తెలిపారు. జన సేవాదళ్ శిక్షణ శిబిరాలను రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని విజయవంతం చేయడానికి సిపిఐ కార్యకర్తలు ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ నాలుగు మండలలా కార్యదర్శులు ఎం సత్తిరెడ్డి, పి సుధీర్, కే శ్రీనివాస్, ఎన్ జంగయ్య, ఇన్ షాప్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాల్ రెడ్డి, మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో విషాదం

**విద్యుత్ షాక్‌తో పశువుల కాపరి శేఖర్, రెండు పాడి గేదెలు మృతి**







**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** విద్యుత్ షాక్ తగిలి ఓ పశువుల కాపరి తో పాటు రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండుపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తోడుపల్లిలో నివాసం ఉండే శేఖర్ పశువుల కాపరిగా జీవిస్తున్నాడు. గురువారం అతని వద్ద ఉన్న రెండు పాడి గేదెలను మేత కొరకు పొలం వద్దకు వెళుతుంటే మార్గమధ్యంలో తొండుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బక్కరత్నం వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా పొలానికి వేసిన కంచేకు ఏర్పాటుచేసిన రాయి స్తంభానికి బోర్ మోటార్ కు సంబంధించిన స్టాటర్ పెట్టడంతో మోటర్కు ఉన్న వైరు పొలం కంచకు తగిలి కంచకు ఏర్పాటుచేసిన వైర్లకు కరెంట్ షాక్ తగలడంతో అక్కడ గడ్డి మేస్తున్న రెండు పాడి గేదెలు పొలం కంచె ఏర్పాటుచేసిన ఇనుప వైర్లకు తగలడంతో వాటిని కాపాడేందుకు వెళ్లిన పశువుల కాపరి శేఖర్ (33) విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు రెండు పాడి గేదలు కూడా విద్యుత్ షాక్ తో మృతి చెందాయి.

విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని శేఖర్ ను ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టార్టం ఉస్మానియా హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు శేఖర్‌కి గత ఆరు నెలల క్రితమే వివాహం జరిగిందని ఇప్పుడు శేఖర్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

**- సీఎంకు ఘనంగా స్వాగతం పలుకుదాం**

**- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





**సంగారెడ్డి, మే 22, ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్ ను,సీఎం చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం, నిమ్జ్ రోడ్, కేంద్రీయ విద్యాలయ భవనం,సభ స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ వేదిక, విఐపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ,వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.





# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**- మైలార్దేవుపల్లిలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**- హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్**






**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మైలార్దేవుపల్లిలోని గురువారం దుర్గా కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అంతేకాకుండా ప్రతి పేదవాడికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఏకకాలంలో ప్రతి రైతుకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు. ఉగాది పండుగ రోజు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏ కోటీశ్వరులైతే తింటున్నారో అదే సన్నబియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఇతర దేశాలలో అనేక పెట్టుబడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారన్నారు ఈ పెట్టుబడుల ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు ఉందన్నారు. కార్యకర్తలు బాగుంటేనే పార్టీ బాగుంటుందని పార్టీ బాగుంటేనే ప్రభుత్వం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్,శంషాబాద్ మాజీ జెడ్పిటీసి నీరటి తన్వీరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గుప్తా,రాచమల్ల సిద్దేశ్వర్,దూడల వెంకటేష్ గౌడ్, జల్లపల్లి నరేందర్, సానేం శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, ఇంద్రపాల్ రెడ్డి,దవనాకర్ గౌడ్, సులోచన, కోటేశ్వర్ గౌడ్, జహంగీర్ ఖాన్, ప్రభాకర్ యాదవ్, విట్టల్ నాథ్ గౌడ్, శంకర్, ప్రశాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- నందిగామ మండలం అంకిరెడ్డి గూడలోఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**





**నందిగామ, మే 22(ప్రజాజ్యోతి) :** ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం అంకిరెడ్డి గూడ గ్రామంలో గురువారం పేద ప్రజలకు మంజూరైన ఇందిరమ్మ గృహాల భూమి పూజ కార్యక్రమాలకు హాజరై పలు ఇండ్లకు ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరుల ఆధ్వ ర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమాలకు కాం గ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్య క్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లా డుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలో అరులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ లో నిరుపేదలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, నేతలు కృష్ణ యాదవ్, రవీందర్, రఘు నాయక్, ఇబ్రహీం, శ్రీను నాయక్, వెంకట్ రాం రెడ్డి,అందే మోహన్ ముదిరాజ్,పులి మామిడి రాజేష్ గౌడ్,ఖదీర్, శ్రీకాంత్ రెడ్డి,సుదర్శన్ గౌడ్, వీరశం, రాజు,కృష్ణ రెడ్డి,హరినాడ్ రెడ్డి, జగదీశ్వరప్ప, బాలరాజు గౌడ్, సురేష్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్ర పాల్ రెడ్డి, రాంరెడ్డి,నవీన్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శంకరయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి,నర్సింలు గౌడ్, విగ్నేష్ రెడ్డి రవీందర్ గౌడ్, అంజి యాదవ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీను,సీతారాం, అన్వర్, శ్రీహరి గౌడ్, కొప్పునూరి ప్రవణ్,శ్రీశైలం, యదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

జగిత్యాల, మే22,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పెద్ద హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం





స్వామివారికి ఫల, పంచామృత అభిషేకం, అలంకరణ, మంత్రపుష్పం, అష్టోత్తర పూజ,,హారతి,తీర్థ, ప్రసాద వితరణ జరిగింది. ఉదయం నుండి భక్తులు పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా దర్శనానికి తరలి వచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ఆలయ అధ్యక్షుడు,కార్యవర్గం, భక్తులు, మాతలు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తి ని పెంపొందించండి

- దేశ భక్తియే కాకుండా సాంప్రదాయలను విద్యార్థులకు
- నెరిపించాలి
- మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి
- శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, మే22,ప్రజాజ్యోతి
విద్యార్థుల్లో దేశభక్తితో పాటు మన సాంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు




నేర్పించాలని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కోరారు సిలబస్ లో వస్తున్న మార్పుల వల్ల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని వారు కోరారు పాఠశాల మౌలిక సదుపాయాల విషయంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ కృష్ణ సాయి రాజకుమార్ చంద్రశేఖర్ జగదీశ్వర్ దేవేందర్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా కొనసాగుతున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

**అర్ధరాత్రి సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల మే 22 ప్రజా జ్యోతి




కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. నిన్న అర్ధరాత్రి సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు మరియు సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

## మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల (మే 22 )ప్రజా జ్యోతి:
కొండగట్టు హనుమాన్ పెద్ద జయంతిని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సర్గీయ పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సమయంలో గత కొన్ని సంవత్సరాలుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణి కార్యక్రమన్ని ప్రారంభించి మాలదారులకు భక్తులకు ఎమ్మెల్యే మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కంచర్ల లక్ష్మణాచారి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అంజన్న పండుగ

**ముగిసిన హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు**

మల్యాల (మే 22 )ప్రజా జ్యోతి:
కొండగట్టులో హనుమాన్ పెద్ద జయంతి వేడుకల సందర్భంగా భక్తులతో అంజన్న పండుగ అంబరాన్నంటింది . ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కొండగట్టు క్షేత్రం రామనామ స్మరణతో మారు మోగింది. కోరిన కోర్కెలను తీర్చి కొంగుబంగారమయ్యే కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రాన్ని గురువారం మాలదారులు అధిక సంఖ్యలో చేరుకొని ముడుపు చెల్లించి మాల విరమణ చేసి మొక్కు చెల్లించుకున్నారు. హనుమాన్ పెద్ద జయంతి వేడుకల చివరి రోజు తిరుమంజనం, ద్రావిడ ప్రబంధ పారాయణం, స్వామివారికి పంచామృతాలచే అభిషేకం, సహస్ర నాగవల్లి అర్చన, తులసి అర్చన, హెూమం నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్ ను పువ్వులు పండ్లు ఆకులతో భద్రాచలం నుండి వచ్చినటువంటి శేష వస్త్రాలను స్వామివారికి అలంకరించారు.

రద్దీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు గురువారం ముగియనుడడంతో బుధవారం అర్ధరాత్రి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొండగట్టు గుట్ట పైకి చేరుకుని రద్దీని పరిశీలించారు. అక్కడ ఉన్న భక్తులతో వసతులపై ఆరా తీశారు. భక్తుల వసతి గురించి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా వాహనాల పార్కింగ్,సీసీటీవీ ఫుటేజ్, రద్దీకి తగ్గట్లుగా పోలీసు బందోబస్తు ఏర్పాటుపై స్థానిక సీఐ నీలం రవితో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చర్చించారు. రద్దీ ప్రదేశాలను కాలినడకన తిరిగి చూసి పలు సూచనలు చేశారు. వర్షం వల్ల ఇబ్బంది పడ్డ అంజన్న భక్తులు కొండగట్టు గుట్టపైకి చేరుకున్న అంజన్న భక్తులు బుధవారం కురిసిన వర్షం వల్ల ఇబ్బంది పడ్డారు. వీచిన గాలులకు చలువ పందిర్లు టెంట్లు కొన్నిచోట్ల పడిపోవడంతో అంజన్న భక్తులు తడిసి ముద్దయ్యారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో వర్షానికి తడవాల్సిన పరిస్థితి నెలకొందని భక్తులు తెలిపారు. కొండగట్టు అంజన్న దర్శించుకున్న ప్రముఖులు హనుమాన్ పెద్ద జయంతి వేడుకల సందర్భంగా గురువారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు. అలాగే పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా పూరనిపేట లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు



జగిత్యాల, మే22,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రం లో పూరనిపేట లోని శ్రీశివపంచాయత్ ఆంజనేయ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పెద్ద హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిపారు . ఉదయం స్వామివారికి ఫల, పంచామృత అభిషేకం, అలంకరణ, మంత్రపుష్పం, అష్టోత్తర పూజ తరువాత స్వామివారికి పూలంగి సేవ తమలపాకుల అలంకారం జరిపారు తదుపరి స్వామివారి కి ప్రీతికరమైన షెనిగల హరమ్,అరిసెల దండ, వడలు దేవుడికి నైవైద్యం సమర్పించారు తదుపరి విచ్చేసిన భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలు అన్ని ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు ఈ విశేష పూజలు అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాదా వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు మాతలు, పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

జగిత్యాల, మే22, ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లాలోని పోలీస్ ప్రధాన



కార్యాలయం లో భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని ఏర్పాటు చేసిన కార్యాక్రమములో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 22న ఆయన జయంతినిఘనంగానిర్వహిస్తునామని అన్నారు భాగ్యరెడ్డివర్మ జీవితం అందరికీ స్పూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.

## మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల మరణం

**ప్రపంచ కార్మిక వర్గానికి తీరని నష్టం !**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 22:
మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు భారత పాలకవర్గాల కిరాయి సైన్యం చేతిలో చిక్కి మరణించడం..ప్రపంచ కార్మిక వర్గానికి తీరని నష్టం అని ప్రజాస్వామిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కామ్రేడ్ నంబాల కేశవరావు అనుక్షణం భారత కార్మిక కర్షక ఆదివాసి దళితుల మహిళల ముస్లిం మైనార్టీ పేద ప్రజల ఓసి వర్గం వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం మధ్యతరగతి విద్యార్థి వర్గం కోసం 50 సంవత్సరాలు భారత దీర్ఘకాలిక సాయుధ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేశారని అన్నారు. నమ్మిన



ఆశయాల కోసం భారత ప్రజలకు ప్రపంచ శ్రామిక వర్గానికి ఇచ్చిన ప్రామిస్ మేరకు యుద్ధభూమిలో అమరుడైన వీరుడికి ప్రపంచ అశేష ప్రజల అనాధల తరపున జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. అస్తమించిన సూర్యకిరణాలు రేపు ఉదయిస్తాయి అనే మాట ఎంత నిజమో కామ్రేడ్ అమరుడు నంబాల కేశవ రావు ఆశయం విప్లవం కమ్యూనిజం విజయవంతం కావడం కూడా అంతే నిజం అని తెలిపారు.భారత అమరవీరులు కలలు కన్నా నూతన ప్రజాస్వామిక విప్లవం సోషలిజం ! అంతిమంగా కమ్యూనిజం ప్రస్తుతం అది విజయవంతం కాకుండా ఆగిపోయిన అమరవీరుల త్యాగాల ప్రభావం సిద్ధాంతం ఆచరణ నిజాయితీ భారతదేశంలో ప్రతి పేదవాడి గ్రామాన్ని ప్రభావితం చేసిందన్నారు. ఈ అంశం రేపు జరగబోయే భారత నూతన విప్లవ సంగ్రామానికి చాలా చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు

## రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షణ

చొప్పదండి, మే 22(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్



సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల కళాశాలల్లో చదువుకుని ఉద్యోగం పొంద లేని వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారని సైనిక్ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ జి. కాళహస్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ కళాశాలలో చదువుకొని ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగం రాని వారు ఉంటే వారికి ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకోసం ప్రభుత్వ చొరవతో ఉన్నతి ఫౌండేషన్ ముందుకొచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు రుక్మాపూర్ కళాశాలలో వెంటనే శిక్షణ కోసం దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త

**వారి సేవలు చిరస్మరణీయం**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 22:
ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘసంస్కర్త అని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గ ముందుగా ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. సంఘసంస్కర్త భాగ్యరెడ్డివర్మ హైదరాబాద్ సంస్థానంలో సంఘ సంస్కరణకు కృషి చేసిన మహెూన్నతుడు, సంఘ సంస్కరణల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఆంధ్రసభ స్థాపకుడిగా హైదరాబాద్‌లో దళిత పాఠశాలను ప్రారంభించి, దళిత అభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మడ్, స్పెషల్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
- నూతనంగా ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -22:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాల పై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని కలెక్టర్ సూచించారు.మహిళల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు పథకాల పై వివరాలతో కూడిన బుక్ లెట్ అందించామని అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సి సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక యూనిట్ స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖ లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాల రూపకల్పన పై ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంచుకోని, వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. త్వరలో మండల స్థాయిలో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, డి డబ్ల్యు ఓ, వేణుగోపాల్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డి ఎం %డ% హెచ్. ఓ .డా. అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు చేపట్టాలి
- సుల్తానాబాద్, ఓదెల మండలాల్లో ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ,మే -22
:జిల్లాలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో,ఓదెల మండల కేంద్రం లో ఉన్న ఎస్సారెస్పీ కాలువలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కాల్వలను వర్షా కాలం లోగా మేయిన్ కేనాల్ తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఓదెల మండలంలో ఉన్న దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఓదెల ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
-

## ఎంపీ వద్దిరాజు భగవాన్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. హనుమాన్



జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన మనుమరాలు వద్దిరాజు సహశ్రికను వెంట తీసుకుని ఆలయాన్ని సందర్శించి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ రాష్ట్రం,ప్రజలు శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని వేడుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ వద్దిరాజుకు సాదర స్వాగతం పలికి కండువా,పూలదండతో సత్కరించి,పండ్లు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

## ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తులు ఆహ్వానం ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి)

ధూప దీప నైవేద్య పథకానికి సత్తుపల్లి నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో



దేవాలయాలకు ఈ పథకం వర్తిస్తుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం తెలియజేశారు. ఈ పథకం కింద ఎన్నిక అయిన ఆలయాలకు నెలకు రూ..4వేల రూపాయలు,ధూప దీప నైవేద్యం కోసం రూ ..6వేలరూపాయలను అర్చకునికి గౌరవ భృతి గా చెల్లించనున్నారు. ఈ పథకం కోసం దరఖాస్తుదారుల పూర్తి చేసిన అప్లికేషన్ పాత జిల్లా సహాయ కమిషనర్, దేవదాయ ధర్మ దాయ శాఖ, హైదరాబాద్ కార్యాలయంలో ఈనెల 24వ తేదీ లోపుగా సమర్పించాలని అన్నారు. ఈ అప్లికేషన్ కావలసినవారు ఎండోమెంట్స్. టిఎస్. ఎన్ఐసి. ఇన్ అనే వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని వారు తెలియజేశారు.

## సమాజ సేవలో మామిళ్ళపల్లి కృష్ణయ్య

### కిష్టారం సొసైటీ అధ్యక్షుడు సంతాప సభ

సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన మృతికి గురువారం సంతాప సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,డైరెక్టర్లు హాజరై ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, వ్యవసాయం చేసుకుంటూ, అంచలంచెలుగా ఎదిగి, అనంతరం వ్యాపారంపై దృష్టి సారించి,ఉన్నత



స్థితికి చేరుకున్న మామిళ్ళపల్లి కృష్ణయ్య సమాజ సేవ చేయాలనే దృక్పథంతో, తాను సంపాదించిన దాంట్లో కొంతమేరకు ప్రజలకు సేవ రూపంలో అందించాలనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలతగా గ్రామ సర్పంచిగా,లైన్స్ క్లబ్ బాధ్యులుగా, సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి,ప్రభుత్వ సహకారంతో కిష్టారం లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,కిష్టారాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పదంలో ముందుకు నడవాలని అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసి, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మహనీయుడు అని అన్నారు.ఆయన మృతి సమాజంలో తీరని లోటు అని సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్,తాటి ఈశ్వరి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పుల్లారావు , డైరెక్టర్లు అప్పారావు, లోకేశ్వరరావు, అప్పారావు, దుర్గాప్రసాద్, బిక్షపతి,కుమారి,విజయ్ కుమార్ రెడ్డి,రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, మాజీ సర్పంచ్ పానెం రేణుక ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ రావు, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజు, సొసైటీ సీఈవో జువ్వాజి వినయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్, రహీం తున్నీస బేగం వారి కుమార్తె రుక్య తసీమా, కమల్ వివాహ వేడుక గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియ జేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,జక్కుల ప్రభాకర్,గౌర్లమారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, గాదే చెన్నారావు, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం.. ఇది దేశానికే గర్వకారణం

### రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం

### రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై కుట్రలు: మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:

స్థానిక కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు



పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవసరం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

## పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేసిన ఏఎంసీ దోమా

### ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని,అభివృద్ధి చెందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. మండల పరిధిలోని తుంబూరు సొసైటీలో 50% సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలను ఆయన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పచ్చి రొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకొని, భూసారం పెంచుకొని, పంటలు మంచిగా పండించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రతి ఒక్క రైతు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్ లో రైతులు నకిలీ విత్తనాలను కొనవద్దన, లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలను అమ్మినా, రైతులను మోసం చేసిన క్షమించేది లేదని వ్యవసాయ అధికారులకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వెంటనే స్థానిక శాసన సభ్యురాలు దృష్టికి తీసుకొని వెళ్ళితే ఆ షాపులు సీజ్ చేస్తామని అన్నారు. రైతులకు అన్ని విధాల ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులకు, ఎమ్మెల్యే రాగమయికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిలుకుర్తి కృష్ణమూర్తి, సీఈవో పొట్లపల్లి వెంకటరత్నం, ఏఎంసి డైరెక్టర్ వినుకొండ కృష్ణ, ఏ ఈ ఓ ఆశాజ్యోతి, పంచాయతీ సెక్రెటరీ,కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మాజీ స్పీకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత

భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి



దేవస్థానంలో స్వామివారిని తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి లు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మితాయారు, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, మండల కన్వీనర్, కో-కన్వీనర్లు



ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్కుమార్, కొలల జయ ప్రేమ్ కుమార్ , సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రామోజు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సొసైటీలకే ఇసుకర్యాంపుల నిర్వహణ బాధ్యత

### ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :

గిరిజన గ్రామాల్లో పిసా చట్టం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకుని జీవనం పెంపొందించుకుని తమ గ్రామాల్లో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా



సొసైటీలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళలు కాంట్రాక్టర్లు, బినామీలను నమ్మి ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా ఐకమత్యంతో గోదావరి నుంచి ఇసుక వెలికితీత, నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీలో గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. ర్యాంపుల నిర్వహణ తీరు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ర్యాంపులు నిర్వహించే గిరిజన మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారై ఉండాలని, బినామీలను దరిచేరనీయవద్దని, ఇసుక సరఫరాకు సంబంధించి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని ఇలా ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యత తీసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇసుక ర్యాంపులు నిర్వహించుకునే గిరిజన మహిళలకు "సాంకేతిక సహకారంతో పాటు ఆర్థికసహకారం, మహిళలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను నియమించి వారి సలహాలు, సూచనలతో ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడీ మైన్స్ దినేష్ కుమార్, ఏజెన్సీలోని ఆయా గ్రామాల సొసైటీల మహిళలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి):

పట్టణ, మండలం గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు.





ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని స్వాగతించి ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసి, పూర్ణకుంభంతో అభినందించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుంచి హనుమాన్ జయంతి ఉత్సవ కార్యసిద్ధి కొరకు, సకల సౌభాగ్యాలకు హనుమత్ ఆరాధన, తిరు మంజన సేవ, వడమాల సేవ, అష్టోత్తర నాగవల్లి పత్ర పూజ, విశేష అర్చన ఆరాధన కైంకర్యాలు వంటి పూజలు ఉదయం నుంచి హనుమంతునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని వేలాదిమందికి భక్తుల అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, బత్తుల భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## 46వ డివిజన్‌లో అంగన్వాడీ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగర పాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్‌లో కొత్తగా అంగన్వాడి సెంటర్ నిర్మించడం కోసం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం స్థలాన్ని పరిశీలించారు. ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని,





చిన్నపిల్లలకు పోషకాహారం, విద్య మరియు ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించే లక్ష్యంతో ఈ సెంటర్‌ను నిర్మించేందుకు కసరత్తు ప్రారంభమైంది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "అంగన్వాడి సెంటర్ నిర్మాణం అనేది తల్లి%-%శిశు సంక్షేమానికి ఎంతో కీలకమైన అంశం. త్వరితగతిన ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.స్థల పరిశీలనలో ఆ డివిజన్ కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో పాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులు కూడా పాల్గొన్నారు. సదరు సెంటర్ నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక అంశాలను, అవసరాలను కమిషనర్ వివరించారు.

## గ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

భద్రాచలం టౌన్, మే 22, ప్రజాజ్యోతి :

భద్రాచలం వాస్తవ్యులు బెనుకు శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి ల మేనకోడలు ఐతంరాజు మౌనిక నాగేంద్ర వివాహం సందర్భంగా ఎటపాక లోని గ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెనుకు శ్రీనివాసరావు



మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివాహ దినోత్సవం రోజు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, అక్షయ్, రవి, భరత్, గొర్రెముచ్చు శీను, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం : త్రీటౌన్ సిఐ శివప్రసాద్

కొత్తగూడెం, మే 22, ప్రజాజ్యోతి :

ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడుదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం రైతు బజార్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన





ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి ఆంజనేయుడి సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కమిటీ నిర్వాహకులు సిఐను శాలువాతో సన్మానించించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేఖ రాజు, నమ్మి జగదీశ్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, అత్తులూరి అరుణ్, తెలంగాణ సురేష్, సుదర్శన్, నారాయణ సింగ్, ఏమునూరి శివ కృష్ణ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నంబాల కేశవరావు హత్యను ఖండించండి : న్యూ డెమోక్రసీ

గుండాల,మే 22, ప్రజాజ్యోతి : మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావును పట్టుకొని కాల్చి చంపారని ఇది ముమ్మాటికే హత్యేనని న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరం సీతారాములు మాట్లాడుతూ నంబాల కేశవరావును ఒరిస్సాలో పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ చేశారని అందులో







అమాయకులైన 26 మంది గిరిజనులు మావుస్ నాయకులు అసువులు బాసారన్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చల పేరుతో ఆరు లేఖలు ఒక ఇంటర్వ్యూ ద్వారా తెలియజేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. శాంతి చర్చల పేరుతో వివిధ పార్టీ నాయకులు మేధావులు కమిటీగా ఏర్పడి అనేకసార్లు ప్రభుత్వానికి చర్చ జరపాలని నివేదికలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటూ బూటకపు ఎన్కౌంటర్లు, హత్యలకు పాల్పడుతుందని అందులో భాగంగానే నంబాల కేశవరావు తోపాటు 26 మందిని కాల్చి చంపారని వారు విమర్శించారు. ఒకవైపు చర్చలు జరపాలని పదే పది కోరుతున్నప్పటికీ రాజ్యాంగానికి విరుద్ధంగా, చట్టానికి వ్యతిరేకంగా అమాయకులపై దాడులకు పాల్పడుతుందని, ఇప్పటికైనా ఈ దాడులు ఆపాలని వారన్నారు. ప్రజలు, పార్టీలు, మేధావులు చర్చలు జరపాలని అంటుంటే ప్రభుత్వం చంపడమే మార్గమని అంటున్నారని, ప్రజలు, మేధావులు, ప్రజాసామిక వాదులు, ఆదివాసులు అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ప్రజా ఉద్యమాలకు పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వ్యాసారుపు వెంకన్న, వర్షిక రవి, అర్రె నరేష్, పెంటన్న, ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య, మానాల ఉపేందర్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రైతుల దైన్యం!!

- రోజులతరబడి పడిగాపులతో నష్టం
- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం రాసులు
- సకాలంలో కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

నిజామాబాద్,మే22(ప్రజాజ్యోతి): జిల్లాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి రోజులు, వారాల తరబడిగా పడిగాపులుగాస్తున్నా హమాలీలు లేక తూకం వేయడం లేదు. కొన్నిచోట్ల తూకం వేసినా లారీలు రాక వడ్లు రైస్ మిల్లులకు తరలించలేకపోతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదాలాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లతో పాటు మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి మొలకలు వస్తున్నాయి. పలుచోట్ల రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదకు కొట్టుకుపోయి రైతులకు నష్టం వాటిల్లుతోంది. యాసంగిలో రైతుల నుంచి మొత్తం ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కాగా అనేక చోట్ల ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోంది. వరిసాగు చేసిన రైతులందరూ హార్వెస్టర్లతో పంట కోసి వడ్లను కేంద్రాల వద్దకు తీసుకువస్తున్నారు. కానీ హమాలీల కొరత వల్ల వడ్లు తూకం వేయలేక పోతున్నారు. స్థానిక కూలీలు ముందుకు రాకపోతుండగా బీహార్ కూలీలు వస్తేగాని వడ్లు కాంటా పెట్టలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు సరిపడినన్ని లారీలు రాకపోవడంతో కాంటా పెట్టిన వడ్ల సంచులను రైస్ మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. ఈ క్రమంలో తరచు వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాలు జలమయమవుతున్నాయి. వడ్లు తడిసి ముద్దవుతున్నాయి. కాంటాపెట్టి బస్తాల్లో నింపి రైస్? మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు నానిపోతున్నాయి. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వడ్లు ఎండక



మొలకలు వచ్చాయి. బుధవారం కురిసిన వర్షానికి పలు ప్రాంతఆల్లో రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదలో కొట్టుకుపోయాయి. ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. కేంద్రాల నిర్వాహకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి చాలా రోజులవుతున్నా కాంటా పెట్టడం లేదని, అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతన్నను అతలాకుతలం చేసింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం దంచికొట్టింది. ఫలితంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ఆరబెట్టిన, బస్తాల్లో నింపిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు కుంటాల, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బేల మండల కేంద్రంలోని మార్కెట్? యార్డులో ఉన్న జొన్నలు తడిసిపోయాయి. దండేపల్లి మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో కళ్లాల్లో ఉన్న వరి కుప్పల్లోకి నీరు చేరింది. కుప్పలపై ప్లాస్టిక్ కవర్స్ కప్పినా వరద కుప్పల్లోకి చేరింది. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవడంతోనే సెంటర్ల వద్ద ఉన్న వడ్లు తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సరైన ఏర్పాట్లు చేయయకపోవడంతో అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆరోపిస్తున్నారు. లారీల కొరత కారణంగా తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు చేర్చకుండా కేంద్రాల్లోనే ఉంచడంతో అవి తడిసిపోయాయి. ఈదురు గాలులకు జన్నారం మండలంలో మండలంలోని తపాలపూర్ లో పలువురి ఇండ్ల రేకులు లేచిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి కరెంట్ సరఫరలో అంతరాయం ఏర్పాడింది. సిర్పూర్ టీ లోని సీడం రుకుంబాయి అనే మహిళ ఇంట్లోకి వరద చేసి వస్తువులు తడిసిపోయాయి. దహెగాం మండలంలో గాలివానకు కల్లాల్లోని వడ్లకుప్పలపై కప్పిన కవర్లు కొట్టుకుపోయి వడ్లు తడిసిపోయాయి. వనపర్తి జిల్లాలో రైతులు అరిగోస పడుతున్నారు. దాదాపు 15 రోజులుగా సెంటర్లకు తీసుకొచ్చిన వడ్లను కాంటా చేయకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. ప్రధానంగా లారీల ఏజెన్సీలు సరిపడా వాహనాలను సమకూర్చకపోవడం, హమాలీల సమస్య తీవ్రంగా ఉండటంతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయి. దాదాపు 15 రోజులుగా జిల్లాలోని గోపాల్‌పేట, రేవల్లి, పాన్‌గల్, వీపనగండ్ల, మదనాపురం మండలాల్లోని కొన్ని సెంటర్ల వద్ద కొనుగోళ్లు లేట్?అవుతున్నాయి. వడ్ల లోడ్?తో వెళ్తున్న లారీలు రోజులు తరబడి తిరిగి రాకపోవడంతో సెంటర్ల నిర్వాహకులు కాంటాలు వేయడం లేదు. నాలుగు రోజులుగా ఆయా సెంటర్ల పరిధిలో రైతులు వడ్లను కొనుగోలు చేయాలని ధర్నాలకు దిగారు. విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఆయా ప్రాంతాల్లోని సెంటర్లను పరిశీలించారు. కొనుగోళ్ల అంశంపై ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావుఅధికారులతో సమీక్ష నిర్వహించారు. వడ్ల కొనుగోళ్లు ఆలస్యంపై సమీక్షలో ఆరా తీశారు. సెంటర్ల వద్దకు లారీలు ఎందుకు టైంకు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే లారీల ఏజెన్సీలతో మాట్లాడాలని, కలెక్టరేట్?కు లారీలను తీసుకొచ్చి ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు.

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

### -జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
### -సంఘాన్ని బలోపేతం చేయండి : రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

జగిత్యాల, మే 22(ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని



అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్దం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సన్నాహక కమిటీ ఏర్పాటు:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్.శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృథ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

# మట్టిలో కలిపేశాం..

మొదటిపేజీ తరువాయి..

గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్–ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.



## ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. అడివి బిడ్డల జీవన ప్రమాణాలను



మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

## ఫెమా నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ కు నోటీసులు జారీ చేసింది హైకోర్టు. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి



సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు ప్లాన్ చేసింది. అయితే చివరి నిమిషంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు. ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహరించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

## గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

మొదటిపేజీ తరువాయి..

**మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే.. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే**



**సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో ందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.**

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా? లేదా ఆరోగ్యం సరిగా లేదు.. రాలేమని తప్పించుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కెసిఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967